RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD సంపుటి : 10 సంచిక : 339 శుక్రవారం 11 - 07 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ/-

## సర్పంచ్ ఎన్నికలపై ఉత్కంఠ కేబినెట్ భేటీలో కీలక చర్చ



- ఇప్పటి వరకు 18 కేబినెట్ సమావేశాలు జరగగా ఇవాళ 19వ సారి కేబినెట్ సమావేశమైంది
- గతంలో జరిగిన కేబినెట్ సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాలు, అమలుపై సమీక్ష
- ముఖ్యంగా లోకల్ బాడీ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే విషయంలో మంత్రిమండలి కీలక నిర్ణయం!

తెలంగాణ కేబినెట్ భేటీలో రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర మంత్రిమండలి సమావేశం కొనసాగుతున్నది. 2023లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ఇప్పటి వరకు 18 కేబినెట్ సమావేశాలు జరగగా ఇవాళ 19వ సారి కేబినెట్ సమావేశమైంది. ఇవాళ్టి భేటీలో గతంలో జరిగిన కేబినెట్ సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాలు, అమలుపై సమీక్షతో పాటు రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ విషయంలో చర్చిస్తున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా లోకల్ బాడీ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే విషయంలో మంత్రిమండలి కీలక నిర్ణయం తీసుకోబోతున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో మంత్రివర్గం ఎలాంటి నిర్ణయం - మిగతా 2 లో

## కల్తీ కల్లు ఘటన, కాంగ్రెస్ పాలనపై కేటీఆర్ తీవ్ర విమర్శలు



- కూకట్‌పల్లి కల్తీ కల్లు ఘటనపై స్పందించిన మాజీ మంత్రి కేటీఆర్
- మృతుల కుటుంబాలకు రూ.20 లక్షల పరిహారం ఇవ్వాలని డిమాండ్
- బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని సూచన
- ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలని స్పష్టీకరణ

కూకట్‌పల్లిలో వెలుగుచూసిన కల్తీ కల్లు ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. ఈ ఘటన అత్యంత బాధాకరమని పేర్కొంటూ, బాధితుల పట్ల ప్రభుత్వం అనుసరించాల్సిన వైఖరిపై స్పష్టమైన డిమాండ్లు చేశారు. అదే సమయంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై సామాజిక మాధ్యమ వేదికగా - మిగతా 2 లో

## కొత్త రేషన్ కార్డుల పంపిణీకి రంగం సిద్ధం



2లో

- రాగానే ఊపందుకోనున్న ప్రక్రియ
- స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ కంటే ముందే కార్డుల పంపిణీ
- ఎన్నికలపై స్పష్టత వస్తే పంపిణీ తేదీలు ఖరారు కానున్నట్లు సమాచారం
- ఎమ్మెల్యేల చేతుల మీదుగా ప్రారంభించే అవకాశం
- గత పదేళ్లుగా ఈ ప్రక్రియ నిర్వహించకపోవడంతో చాలా మంది అర్హులకు రేషన్‌కార్డులు దక్కలేదు
- కాంగ్రెస్ సర్కారు ఈ ఏడాది ఏప్రిల్ నెల నుంచి కొత్త రేషన్‌కార్డుల జారీ ప్రక్రియకు శ్రీకారం చుట్టింది

## ఇక లింకులు కాదు, నేరుగా జవాబులే

- అందరికీ అందుబాటులో గూగుల్ ఏఐ మోడ్
- గూగుల్ సెర్చ్‌లో సరికొత్త ఏఐ మోడ్
- ఇక సమాచారం వెతకడం మరింత సులభం
- ఇంగ్లీష్ యూజర్లకు సెర్చ్ ల్యాబ్స్‌తో సంబంధం లేకుండానే వినియోగం
- శక్తివంతమైన జెమిని 2.5 సిస్టమ్‌తో పనితీరు
- ఒకేసారి ఎక్కువ ప్రశ్నలు అడిగే సౌలభ్యం
- వాయిస్ కమాండ్స్, గూగుల్ లెన్స్‌తో అనుసంధానం - మిగతా 2 లో

## మరోసారి యశోద ఆసుపత్రికి కేసీఆర్

- అడ్మిట్ కావాలన్న డాక్టర్లు
- వైద్యుల సూచనలతో ఇవాళ మరోమారు యశోద ఆస్పత్రికి కేసీఆర్
- సాధారణ వైద్య పరీక్షల కోసం యశోద ఆస్పత్రికి వెళ్లిన కేసీఆర్
- అస్వస్థత నుంచి కోలుకున్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్
- ఆరోగ్యం కుదుటపడటంతో ఈనెల 5న ఆయన డిశ్చార్జి అయ్యారు
- వారం రోజుల పాటు విశ్రాంతి తీసుకోవాలని సూచించారు



వైద్యుల సూచన మేరకు మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సోమాజిగూడలోని యశోద ఆసుపత్రిలో అడ్మిట్ అయ్యారు. కేసీఆర్?కు మరోసారి డాక్టర్లు వైద్య పరీక్షలు చేస్తున్నారు. దీంతో - మిగతా 2 లో

## 100 ఏళ్లయినా ఏఐ ఆ పని చేయలేదు

- ప్రోగ్రామర్ల జాబ్స్‌కు రీప్లేస్‌మెంట్ లేదు బిల్‌గేట్స్
- కోడింగ్‌కు మానవ మేధ చాలా అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు
- ప్రోగ్రామింగ్ రంగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) మనకు అసిస్టెంట్‌గా పనిచేస్తుంది
- డీబగ్గింగ్ లాంటి బోరింగ్ విషయాల్లో మనకు సాయం చేస్తుంది
- మానవులకు ఏఐ అనేది ఎప్పుడూ పూర్తి ప్రత్యామ్నాయంగా మారే అవకాశం లేదు



కృత్రిమ మేధ (ఏఐ)తో ఉద్యోగాలు పోతున్నాయని ప్రపంచవ్యాప్తంగా ఆందోళనలు కొనసాగుతున్న వేళ మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ తాజాగా ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. వచ్చే 100 ఏళ్లయినా ప్రోగ్రామర్లను కృత్రిమ మేధ (ఏఐ) భర్తీ చేయలేదని స్పష్టం - మిగతా 2 లో

## నా కుమారులను రక్షించండి మహిళ వినతి.. స్పందించిన పవన్


- ఉద్యోగాల కోసం ప్రయత్నించి ఏజెంట్ చేతిలో మోసం
- మోసపోయి విదేశాల్లో మానవ అక్రమ రవాణా ముఠాల చెరలో
- మయన్మార్ సరిహద్దుల్లో బందీలుగా ఉన్న తమ వారి ప్రాణాలు ప్రమాదంలో ఉన్నాయని తెలిపారు
- తమ కుమారులను రక్షించాలంటూ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు ఓ మహిళ వినతి
- మానవ అక్రమ రవాణా ముఠాల చెరలో తమ ఇద్దరు కుమారులతో పాటు మరో 8 మంది
- వెంటనే స్పందించిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్
- సమస్యను విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ దృష్టికి తీసుకువెళ్లారు



ఉద్యోగాల కోసం ప్రయత్నించి ఏజెంట్ చేతిలో మోసపోయి విదేశాల్లో మానవ అక్రమ రవాణా ముఠాల చెరలో మగ్గుతున్న తమ కుమారులను రక్షించాలని పవన్‌ను గండబోయిన సూర్యకుమారి అనే మహిళ కోరారు. మయన్మార్ సరిహద్దుల్లో బందీలుగా ఉన్న తమ వారి ప్రాణాలు ప్రమాదంలో ఉన్నాయని - మిగతా 2 లో

## మాస్టారుగా ముఖ్యమంత్రి

- పుట్టపర్తిలోని కొత్తచెరువు జెడ్పీ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు చంద్రబాబు పాఠాలు
- మాస్టారుగా మారి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు బోధించారు
- దీనికి సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్
- పుట్టపర్తిలో మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు
- స్కూలు క్యాంపస్‌ను పరిశీలించి క్యాంపస్‌ను సుందరంగా తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించారు
- విద్యార్థులు చిత్రించిన తల్లికి వందనం పోస్టర్లు, కళారూపాలను మంత్రి నారా లోకేశ్ తో కలిసి తిలకించారు



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు మాస్టారుగా మారారు.. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పాఠాలు చెప్పారు. పుట్టపర్తిలోని కొత్తచెరువు జెడ్పీ స్కూల్ లో చంద్రబాబు విద్యార్థులతో ముచ్చటించారు. అనంతరం మాస్టారుగా మారి వారికి బోధించారు. దీనికి సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ కార్యక్రమంలో పాల్గొనేందుకు సీఎం చంద్రబాబు పుట్టపర్తికి చేరుకున్నారు. విమానాశ్రయం నుంచి నేరుగా కొత్తచెరువు జెడ్పీ స్కూల్ కు వెళ్లారు. సీఎం చంద్రబాబుకు ఎన్సీసీ కేడెట్ లు గౌరవ వందనం సమర్పించి స్వాగతించారు.పాఠశాల ఆవరణలో విద్యార్థులు, వార తల్లిదండ్రులతో చంద్రబాబు మాట్లాడుతూ.. విద్యార్థులు చిత్రించిన తల్లికి వందనం పోస్టర్లు, - మిగతా 2 లో

## పవన్ ఛాలెంజ్‌కు లోకేశ్ సై..


- ఇక విద్యాశాఖ ఆధ్వర్యంలో పచ్చదనం
- పవన్ కళ్యాణ్ విసిరిన సవాల్‌ను స్వీకరించిన మంత్రి నారా లోకేశ్
- విద్యాశాఖ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా కోటి మొక్కలు నాటుతామని ప్రకటన
- అమ్మ పేరుతో మొక్క నాటాలన్న ప్రధాని మోదీ పిలుపునకు స్పందన
- కొత్తచెరువులో జరిగిన మెగా పేరెంట్స్-టీచర్స్ మీటింగ్‌లో వెల్లడి
- ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతామని హామీ



రాష్ట్రంలో పచ్చదనాన్ని పెంపొందించేందుకు విద్యాశాఖ ఆధ్వర్యంలో కోటి మొక్కలు నాటే బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేశ్ సంచలన ప్రకటన చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపుతో స్ఫూర్తి పొంది, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ విసిరిన సవాల్‌ను తాను స్వీకరిస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు.శ్రీసత్యసాయి జిల్లా కొత్తచెరువులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి లోకేశ్ "మెగా పీటీఎం-2.0" (తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల సమావేశం)లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "అమ్మ పేరుతో ఒక మొక్క నాటాలని ప్రధాని మోదీ గారు పిలుపునిచ్చారు. దానిని స్ఫూర్తిగా తీసుకుని రాష్ట్రంలో కోటి మొక్కలు నాటాలని పవన్ కల్యాణ్ గారు సవాల్ విసిరారు. ఆ సవాల్‌ను నేను స్వీకరిస్తున్నా. ఒక్క విద్యాశాఖ ద్వారానే ఆ కోటి మొక్కలు నాటి చూపిస్తాం" అని ప్రకటించారు.ం - మిగతా 2 లో

# మొదటిపేజీ తరువాయి

## మాస్టారుగా ముఖ్యమంత్రి



కళారూపాలను మంత్రి నారా లోకేశ్ తో కలిసి తిలకించారు. అనంతరం మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ లోగోతో రూపొందించిన ఫొటో ఫ్రేమ్ లో ఫొటోలు దిగారు. ఈ సందర్భంగా స్కూలు క్యాంపస్ ను పరిశీలించిన చంద్రబాబు.. క్యాంపస్‌ను మరింత సుందరంగా తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించారు. అనంతరం విద్యార్థులకు సీఎం చంద్రబాబు కొద్దిసేపు పాఠాలు బోధించారు.విద్యార్థుల తల్లితండ్రులకు, విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులు అందజేస్తూ.. మార్కులు పెంచుకుని ఉన్నత స్థాయికి వెళ్లాలని విద్యార్థులకు సూచించారు. హాజరు, మార్కుల వివరాలను తల్లిదండ్రులకు వివరించి కౌన్సిలింగ్ నిర్వహించారు. కాగా, రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ, ఎయిడెడ్, అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో ప్రభుత్వం మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ నిర్వహిస్తోంది.వరుసగా రెండో ఏడాది విద్యార్థుల తల్లిదండ్రులు- ఉపాధ్యాయులతో ఈ కార్యక్రమం నిర్వహిస్తోంది. రాష్ట్రంలోని 61 వేల పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో చేపట్టిన మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ 2.0 కార్యక్రమంలో 2.28 కోట్ల మంది పాల్గొన్నారు. ఈ వేదిక ద్వారా పాఠశాల విద్యా ప్రమాణాలు, మౌలిక సదుపాయాలు వంటి అంశాలపై విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి అభిప్రాయాలు, సూచనలను ప్రభుత్వం స్వీకరించింది. ఈ కార్యక్రమంలో భాగంగా తమ తల్లుల పేరిట విద్యార్థులు మొక్కలు నాటనున్నారు.

## పవన్ ఛాలెంజ్‌కు లోకేశ్ సై..



ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటు విద్యాసంస్థలకు దీటుగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని లోకేశ్ తెలిపారు. విద్యార్థులకు కేవలం చదువు మాత్రమే కాకుండా ఆటలు, పాటలు, యోగా వంటి వాటిలో కూడా శిక్షణ ఇస్తున్నామని వివరించారు. విద్యార్థుల ఎదుగుదలలో గురువుల పాత్ర ఎంతో కీలకమని, తల్లిదండ్రుల తర్వాత అంతటి ఉన్నత స్థానం వారిదేనని కొనియాడారు. పాఠశాలల్లో ఎలాంటి రాజకీయాలకు తావులేదని, విద్యార్థుల భవిష్యత్తే తమకు ముఖ్యమని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు.

## కల్తీ కల్లు ఘటన, కాంగ్రెస్ పాలనపై కేటీఆర్ తీవ్ర విమర్శలు



తీవ్ర విమర్శలు గుప్పించారు.కల్తీ కల్లు ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రూ.20 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఆసుపత్రులలో చికిత్స పొందుతున్న బాధితులకు నాణ్యమైన, మెరుగైన వైద్య సేవలు అందేలా చూడాలని కోరారు. భవిష్యత్తులో ఇలాంటి విషాదకరమైన సంఘటనలు పునరావృతం కాకుండా కఠినమైన చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆయన అన్నారు.'ఎక్స్' వేదికగా కాంగ్రెస్ పాలనపై విమర్శలు గుప్పించారు. "ఇందిరమ్మ రాజ్యంలో ఇంటింటికీ బుల్డోజర్" అంటూ ప్రస్తుత పాలనను అభివర్ణించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను గాలికొదిలేసి, ప్రజలు అడగని బుల్డోజర్ పాలనను ముందుకు తెచ్చిందని ఆరోపించారు.పేదలకు రూ.4000 పెన్షన్, మహిళలకు మహాలక్ష్మి పథకం, రైతులకు రుణమాఫీ, రైతు భరోసా, విద్యార్థినులకు ఎలక్ట్రిక్ స్కూటీలు వంటి కీలక హామీలు ఏమయ్యాయని ఆయన ప్రశ్నించారు. మహానగరం నుంచి మారుమూల పల్లెల వరకు బుల్డోజర్ రాజ్యం నడుస్తోందని, తెలంగాణ ప్రజలు మేల్కోవాలని "జాగో తెలంగాణ జాగో" అంటూ పిలుపునిచ్చారు.

## సర్పంచ్ ఎన్నికలపై ఉత్కంఠ కేబినెట్ భేటీలో కీలక చర్చ




తీసుకుంటుందనేది సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

**రాష్ట్ర ప్రభుత్వమే జీవో జారీ చేసే ప్లాన్!**

స్థానిక సంస్థల ఎన్నికలను వచ్చే సెప్టెంబర్ 30లోపు పూర్తి చేయాలని హైకోర్టు ప్రభుత్వాన్ని గత నెల 25న ఆదేశించింది. ఈ మేరకు రిజర్వేషన్ల ఖరారు కోసం ప్రభుత్వానికి హైకోర్టు ఇచ్చిన 30 రోజుల గడువులో సగం రోజులు పూర్తయ్యాయి. మరో 15 రోజులు మాత్రమే మిగిలి ఉంది. ఈ నేపథ్యంలో బీసీ రిజర్వేషన్ల అంశంలో ఎలా ముందుకు వెళ్దాం న్యాయపరమైన చిక్కులు తలెత్తకుండా ఎలాంటి నిర్ణయాలు తీసుకునే విషయంలో మంత్రి మండలి చర్చిస్తున్నట్లు తెలుస్తోంది. రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించి పంపిన బీసీ బిల్లు రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉండటం వల్ల రాజ్యాంగంలోని ఆర్టికల్ 243 (డి) ప్రకారం రాష్ట్ర ప్రభుత్వమే జీవో జారీ చేసి పెంచిన రిజర్వేషన్లు అమలు చేయవచ్చనే వాదన తెరపైకి వచ్చింది. ఈ ఆర్టికల్ ఆధారంగా ప్రభుత్వం ముందుకు వెళ్లాలనే డిమాండ్లు సైతం వినిపిస్తున్నాయి. అయితే కేంద్ర ప్రభుత్వం ఈ విషయంలో నిర్ణయం తీసుకోకపోతే పార్టీ పరంగా బీసీలకు రిజర్వేషన్ల కల్పించే ఆలోచన సైతం అధికార పార్టీ చేస్తోంది. ఈ నేపథ్యంలో పార్టీ బిల్లు ఆమోదం కోసం ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడికి ఏదైనా ప్లాన్ చేస్తున్నదా? లేక జీవో ఇచ్చి ఎన్నికలు నిర్వహించబోతున్నదా..? ఇదేది కాదని పార్టీపరంగా రిజర్వేషన్లు కల్పించనున్నదా..? అనేది ఉత్కంఠగా మారింది. ఈ విషయంలో మంత్రిమండలి ఎలాంటి డెసిషన్ తీసుకోనున్నది మరికాసేపట్లో స్పష్టం కానుంది.

## నా కుమారులను రక్షించండి.. మహిళ వినతి.. స్పందించిన పవన్

మొదటిపేజీ తరువాయి

తెలిపారు. ఎవ్వరు ఎలాంటి ఆపదలో ఉన్నా, తమకు సహాయం చేయండి అని అర్థిస్తే చాలు వెంటనే స్పందిస్తారు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ . ఇటీవల తీవ్ర కష్టాల్లో ఉన్న నటి పాకీజాకు డిప్యూటీ సీఎం ఆర్థిక సాయం అందించారు. ఇలా ఎంతో మందికి.. అనేక విధాలుగా సహాయం అందించారు ఉపముఖ్యమంత్రి. ఇప్పుడు తాజాగా ఓ మహిళ కష్టం చూసి చలించిపోయారు. ఆ మహిళ సమస్య విన్న వెంటనే తక్షణమే స్పందించారు డిప్యూటీ సీఎం.మానవ అక్రమ రవాణా ముఠాల చెరలో మగ్గుతున్న తమ కుమారులను రక్షించాలంటూ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు ఓ మహిళ వినతి చేశారు. దీనిపై వెంటనే స్పందించిన డిప్యూటీ సీఎం.. ఈ సమస్యను విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ దృష్టికి తీసుకువెళ్లారు. ఉద్యోగాల కోసం ప్రయత్నించి ఏజెంట్ చేతిలో మోసపోయి విదేశాల్లో మానవ అక్రమ రవాణా ముఠాల చెరలో మగ్గుతున్న తమ కుమారులను రక్షించాలని పవన్‌ను విజయనగరానికి చెందిన గండబోయిన సూర్యకుమారి అనే మహిళ కోరారు. మయన్మార్ సరిహద్దుల్లో బందీలుగా ఉన్న తమ వారి ప్రాణాలు ప్రమాదంలో ఉన్నాయని, వారిని విడిపించేందుకు సాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.తమ ఇద్దరు కుమారులతో పాటు 8 మంది మానవ అక్రమ రవాణా ముఠాల చెరలో ఉన్నట్లు డిప్యూటీ సీఎంకు మహిళ చెప్పారు. దీనిపై వెంటనే స్పందించిన పవన్.. కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ దృష్టికి తీసుకెళ్లారు. మానవ అక్రమ రవాణా ముఠాల చెరలో చిక్కుకున్న వారిని రక్షించాలని కోరారు. ఈ వ్యవహారంపై విదేశీ వ్యవహారాల శాఖ సానుకూలంగా స్పందించింది. విదేశాల్లో మగ్గుతున్న వారిని వెనక్కి



తీసుకురావడానికి తగిన చర్యలు తీసుకుంటామని డిప్యూటీ సీఎం పవన్‌కు విదేశీ వ్యవహారాల శాఖ హామీ ఇచ్చింది.

## 100 ఏళ్లయినా ఏఐ ఆ పని చేయలేదు

మొదటిపేజీ తరువాయి



చేశారు. కోడింగ్‌కు మానవ మేధ చాలా అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఆయన ఈ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు."ప్రోగ్రామింగ్ రంగంలో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) మనకు అసిస్టెంట్‌గా పనిచేస్తుంది. డీబగ్గింగ్ లాంటి బోరింగ్ విషయాల్లో మనకు సాయం చేస్తుంది. అంతేకాని మానవులకు ఏఐ అనేది ఎప్పుడూ పూర్తి ప్రత్యామ్నాయంగా మారే అవకాశం లేదు. ప్రోగ్రామింగ్‌లో అత్యంత క్లిష్టమైనది- సమస్యను సృజనాత్మకంగా పరిష్కరించడం. దాన్ని మెషిన్స్ చేయలేవు. ఆర్టిఫిషియల్? ఇంటెలిజెన్స్? కూడా ఆ పని పెర్ఫెక్ట్?గా చేయలేదు. ప్రోగ్రామింగ్‌కు జడ్జిమెంట్, ఊహాత్మక ఆలోచనా ధోరణి, పరిస్థితులకు అనుకూలంగా సర్దుబాటు చేయడం లాంటివి అవసరం. ఈ లక్షణాలు ఏఐలో ఉండవు" అని బిల్‌గేట్స్ అని చెప్పారు.

**కోడింగ్ అంటే టైపింగ్ చేయడం కాదు**

'వాస్తవానికి కోడింగ్ రాయడం అంటే కేవలం టైపింగ్ చేయడం కాదు. కోడింగ్ కోసం చాలా లోతుగా ఆలోచించాల్సి ఉంటుంది' అని బిల్‌గేట్స్ అన్నారు. మానవ మేధకు ఉండే సృజనాత్మకత- మరే అల్గారిథమ్?కు ఉండదు అని అభిప్రాయపడ్డారు. గతంలోనూ బిల్‌గేట్స్ ఏఐపై మాట్లాడిన సంగతి తెలిసిందే.

**ఆ జాబ్స్‌కు కూడా ధోకా లేదు!**

కోడింగ్, బయాలజీ, ఎనర్జీ మేనేజ్‌మెంట్ రంగాలకు ఆటోమేషన్ ముప్పు తక్కువేనని బిల్? గేట్స్? అంచనా వేశారు. సమస్యలను పరిష్కరించే సామర్థ్యం, సృజనాత్మకత, పరిస్థితులకు తగ్గట్టుగా సామర్థ్యాన్ని మెరుగుపర్చుకొనే లక్షణాలు మానవులకు మాత్రమే ఉంటాయి. వీటిని ఏఐ ఇంకా సొంతం చేసుకోలేకపోవడమే ఇందుకు కారణమని బిల్? గేట్స్? చెప్పారు.

**ఏఐ దెబ్బకు జాబ్స్ ఉఫ్!**

ఇటీవల వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ 2030 నాటికి ప్రపంచవ్యాప్తంగా 8.5 కోట్ల ఉద్యోగాలను కృత్రిమ మేధ (ఏఐ) భర్తీ చేసే అవకాశం ఉందని అంచనా వేసింది. అదే సమయంలో ఏఐ వల్ల 9.7 కోట్ల కొత్త ఉద్యోగాల సృష్టి జరగవచ్చని ఆశాభావం వ్యక్తంచేసింది. దీనిపైనా బిల్? గేట్స్ స్పందించారు. ఏఐ వల్ల ఉద్యోగులకు పొంచి ఉన్న ముప్పు గురించి తానూ ఆందోళన చెందుతున్నట్లు తెలిపారు. అయితే, కృత్రిమ మేధను తెలివిగా వినియోగించుకుంటే, మన ఉత్పాదకత బాగా పెరిగి, మరింత ఎక్కువ సమయం ఆదా చేసుకోవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు.

**బిల్ గేట్స్ విజయ సూత్రం**

కంప్యూటర్, సాఫ్ట్‌వేర్ తయారీ రంగంలోకి అడుగుపెట్టిన కొత్తలో, ప్రతీ ఇంటికి కంప్యూటర్‌ను చేర్చాలని బిల్ గేట్స్ కలలు కనేవారు. అందుకు అనుగుణంగానే ఆయన కంప్యూటర్ సాఫ్ట్‌వేర్‌ల వ్యాపారంలో సాంకేతిక విప్లవం క్రియేట్ చేశారు. ఆ పరిశ్రమలో విప్లవాత్మక మార్పులను తెచ్చారు. ఆయనకున్న దీర్ఘకాలిక వ్యూహం వల్లే, ఇప్పుడు సాఫ్ట్‌వేర్ పరిశ్రమలో మైక్రోసాఫ్ట్ తిరుగులేని రారాజుగా వెలుగొందుతోంది. మీరు మీ జీవితంలో ఏదైనా పెద్దది చేయాలనుకుంటే రిస్క్ తీసుకోవాల్సిందే అని బిల్ గేట్స్ చెబుతుంటారు. గేట్స్ తన కెరీర్‌లో కష్టమైన పనిని త్వరగా, సులభంగా చేయడానికి అందుబాటులో ఉన్న మార్గాలను వెతకడంలో సక్సెస్ అయ్యారు.విజయాన్ని సెలబ్రేట్ చేసుకోవడం ఎంత ముఖ్యమో, వైఫల్యం నుంచి పాఠాలను నేర్చుకోవడం అంతకంటే చాలా ముఖ్యమని బిల్ గేట్స్ చెబుతుంటారు. మైక్రోసాఫ్ట్‌ను ఏర్పాటు చేయడానికి ముందు బిల్ గేట్స్ తన వ్యాపార భాగస్వామి పాల్ అలెన్‌తో కలిసి ట్రాఫ్-ఓ-డేటా అనే కంపెనీని ఏర్పాటు చేశాడు. అయితే ఆ కంపెనీ పెద్దగా సక్సెస్ కాలేదు.మైక్రోసాఫ్ట్ కంపెనీని ప్రారంభించిన కొత్తలో బిల్ గేట్స్‌ను ఎవరూ పెద్దగా ఆదరించలేదు. ఆయనకు వ్యాపారపరమైన ఆర్డర్లు కూడా అంతగా రాలేదు. క్రమక్రమంగా తన పరిచయాల సహకారంతో తన నెట్‌వర్క్‌ను బిల్‌గేట్స్ పెంచుకుంటూ పోయారు. కట్ చేస్తే ఇప్పుడు ప్రపంచంలోని అన్ని దేశాల్లో మైక్రోసాఫ్ట్ ఉత్పత్తులు భారీ ఎత్తున అమ్ముడుపోతున్నాయి.బిల్ గేట్స్ కూడా పుస్తకాలు బాగా చదువుతారు. తాను చదివిన పుస్తకాల వివరాలను ఆయన నెటిజన్లతో పంచుకుంటూ ఉంటారు. మేధో వికాసానికి పుస్తక పఠనం దోహదం చేస్తుందని గేట్స్ నమ్ముతారు.

## మరోసారి యశోద ఆసుపత్రికి కేసీఆర్

మొదటిపేజీ తరువాయి

ఆసుపత్రి వద్దకు బీఆర్?ఎస్? నేతలు, పార్టీ కార్యకర్తలు చేరుకున్నారు.ఈ నెల 3న కూడా ఆయన యశోద ఆసుపత్రిలో చేరగా అప్పుడు బ్లడ్ షుగర్, సోడియం స్థాయిలు మానిటర్ చేయడానికి రెండు రోజులు ఆసుపత్రిలోనే ఉండాలని వైద్యులు సూచించారు. ఆరోగ్యం కుదుటపడటంతో ఈనెల 5న ఆయన డిశ్చార్జి అయ్యారు. వారం రోజుల పాటు విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. ఆతర్వాత పరీక్షలు చేయాల్సి ఉంటుందని డిశ్చార్జి సమయంలో వైద్యులు సూచించారు. ఈ క్రమంలో వైద్య పరీక్షల కోసం కేసీఆర్ మళ్లీ యశోద ఆసుపత్రిలో చేరారు.అసలేం జరిగింది : షుగర్, సోడియం హెచ్చుతగ్గులతో యశోద ఆసుపత్రిలో బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ చేరిన విషయం తెలిసిందే. అయితే ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కోలుకుంటున్న కేసీఆర్‌ను ఆ పార్టీకి చెందిన పలువురు నేతలు పరామర్శించారు. ఈ క్రమంలో వారితో ఆసుపత్రిలో ఇష్టాగోష్ఠిగా గులాబీ అధినేత మాట్లాడారు. రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులపై చర్చించారు. రైతులకు యూరియా, ఎరువుల లభ్యతతో పాటు వ్యవసాయం, సాగునీరు, ప్రజాసమస్యలపై చర్చించారు. అందుకు సంబంధించిన నేతల నుంచి కేసీఆర్? వివరాలు సేకరించినట్లు పార్టీ నేతలు వెల్లడించారు.జులై 3వ తేదీ సాయంత్రం స్వల్ప అస్వస్థతకు గురై మాజీ సీఎం కేసీఆర్ యశోద ఆసుపత్రిలో చేరారు. అప్పుడు రెండు రోజులుగా నీరసంగా ఉండటంతో ఆసుపత్రికి వచ్చారు. ఆయనకు వైద్య పరీక్షలు నిర్వహించిన వ్యక్తిగత వైద్యుడు డాక్టర్ ఎంవీ రావు సూచనతో ఆయన ఆసుపత్రిలో చేరారు. వైద్యుల బృందం ఆయనకు చికిత్స చేశారు. చికిత్స అనంతరం కోలుకున్న కేసీఆర్, ఆ తర్వాత ఆసుపత్రిలోనే విశ్రాంతి తీసుకున్నారు. అక్కడే బీఆర్ఎస్ నేతలతో ఇష్టాగోష్టిని నిర్వహించారు. ఆ తర్వాత ఆసుపత్రి నుంచి డిశ్చార్జి అయ్యారు. కేసీఆర్ ఆరోగ్యంపై సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు, పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఆసుపత్రికి చేరుకున్నారు.అప్పుడు మాజీ సీఎం కేసీఆర్ అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరా తీశారు. అస్వస్థతతో యశోద ఆసుపత్రిలో చేరారన్న వార్త తెలిసిన వెంటనే ఆసుపత్రి వైద్యులు, అధికారులతో సీఎం మాట్లాడారు. కేసీఆర్‌కు మెరుగైన



చికిత్స అందించాలని వైద్యులకు సూచించారు. కేసీఆర్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అలాగే కేసీఆర్ త్వరగా కోలుకోవాలని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ప్రార్థించారు.కేసీఆర్ ఆరోగ్యంపై కేటీఆర్ ప్రకటన అంతకుముందు కేసీఆర్‌కు ఆసుపత్రిలో అందుతున్న వైద్యంపై ప్రకటన విడుదల చేశారు.నీరసంతో బాధపడుతూ కేసీఆర్ ఆసుపత్రిలో చేరారని తెలిపారు. ప్రాథమిక పరీక్షల్లో రక్తంలో షుగర్ స్థాయిలు అధికంగా, సోడియం స్థాయిలు తక్కువగా ఉన్నట్లు తేలిందని అన్నారు. కేసీఆర్ ఆరోగ్యం నిలకడగా ఉందన్నారు. షుగర్, సోడియం సాధారణ స్థాయికి వచ్చే వరకు వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందారని చెప్పారు.

## కొత్త రేషన్ కార్డుల పంపిణీకి రంగం సిద్ధం

మొదటిపేజీ తరువాయి

అర్హులకు తెలంగాణ ప్రభుత్వం కొత్త రేషన్‌కార్డుల జారీ ప్రక్రియను చేపట్టింది. కుటుంబ సభ్యుల పేర్లను కూడా పాత కార్డుల్లో చేర్చుతోంది. గత పదేళ్లుగా ఈ ప్రక్రియ నిర్వహించకపోవడంతో చాలా మంది అర్హులకు రేషన్‌కార్డులు దక్కలేదు. ఉచితంగా అందించే బియ్యం కోటా కూడా రాకపోవడంతో ఇన్నాళ్లుగా చెప్పులు అరిగేలా ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగారు. ప్రస్తుత కాంగ్రెస్ సర్కారు ఈ ఏడాది ఏప్రిల్ నెల నుంచి కొత్త రేషన్‌కార్డుల జారీ ప్రక్రియకు శ్రీకారం చుట్టింది.ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా కొత్త రేషన్‌కార్డులు జారీ ప్రక్రియ, కుటుంబసభ్యుల పేర్లను పాత కార్డుల్లో చేర్చడం వంటివి జరిగాయి. ప్రస్తుతం వారికి కొత్త రేషన్ కార్డులను జారీ చేసి అందించనున్నారు. జూన్ 2వ తేదీ నాటికి జారీ అయిన కార్డులు ఇప్పటికే జిల్లా పౌరసరఫరాలశాఖ కార్యాలయాలకు చేరాయి. ఆ తర్వాత జారీ అయిన కార్డులను కూడా పంపించే అవకాశాలు ఉన్నాయని ఆ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు.రేషన్? కార్డుల జారీ నిరంతర ప్రక్రియ : రేషన్‌కార్డుల జారీ, కుటుంబ సభ్యుల పేర్లను చేర్పు, మార్పుల ప్రక్రియ నిరంతరాయంగా కొనసాగుతుందని మంత్రులు, అధికారులు పేర్కొంటున్నారు. చాలా మంది ఉమ్మడి కుటుంబాలకు చెందినవారు వారి పేర్లను పాత రేషన్? కార్డుల నుంచి తొలగించాలని అప్లికేషన్లు పెట్టుకుంటున్నారు. పేర్లు తొలగించిన వెంటనే కొత్త రేషన్? కార్డులకు అప్లికేషన్లను చేస్తున్నారు. మొన్నటి వరకు పాత కార్డుల్లోంచి పేర్లను తొలగించడానికి చాలా మంది అస్సలు అంగీకరించలేదు.దరఖాస్తులు చేసుకున్న వారికి వెంటనే కొత్తకార్డులు జారీ కావడంతో ఒకరిని చూసి ఒకరు ఇలా చాలా మంది కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు పెట్టుకుంటున్నారు. ఈ సందర్భంగా కామారెడ్డి డీఎస్‌వో మల్లికార్జున్‌బాబు మాట్లాడుతూ కొత్తగా దరఖాస్తులు పెట్టిన వారికి రేషన్‌కార్డుల పంపిణీపై ఇంకా స్పష్టత రాలేదని తెలిపారు. దృశ్య మాధ్యమ సమీక్షలో మాత్రం ఈ జులై 14వ తేదీ నుంచి కార్డులను పంపిణీ చేయాలని సూచిం చారని, ఇప్పటి వరకు అధికారికంగా ఎలాంటి సమాచారం అందలేదని పేర్కొన్నారు.ఈ నెల 14 నుంచి పంపిణీకి అవకాశం : ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా జారీ అయిన రేషన్ కార్డులను స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ కంటే ముందుగానే లబ్ధిదారులకు పంపిణీ చేసే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఇటీవల సివిల్ సప్లైస్? డిపార్ట్‌మెంట్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఈ నెల 14వ తేదీ నుంచి కొత్త రేషన్‌కార్డుల పంపిణీకి తగిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అధికారిక సమాచారం ఇంకా రాకపోవడంతో నియోజకవర్గాల వారీగా కార్డులను విభజించి పంపిణీకి చేసేందుకు సిద్ధంగా ఉంచారు.కొత్త రేషన్? కార్డులను ఎమ్మెల్యేల చేతుల మీదుగా పంపిణీ చేయించనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం జరుగుతున్న మంత్రిమండలి సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికలపై తుదినిర్ణయం వెలువడుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. తేదీలు ఖరారైన వెంటనే నియోజకవర్గాల వారీగా రేషన్ కార్డుల పంపిణీ కొనసాగుతుంది. స్థానిక ఎన్నికల నిర్వహిస్తారని గ్రామంలో వివిధ పార్టీల నేతలు పోటీ చేయడానికి ఇప్పటినుంచే సిద్ధమవుతున్నారు.

## ఇక లింకులు కాదు, నేరుగా జవాబులే

ఇంటర్నెట్‌లో సమాచారాన్ని వెతికే విధానాన్ని పూర్తిగా మార్చేసే దిశగా గూగుల్ ఒక కీలక ముందడుగు వేసింది. తన సెర్చ్ ఇంజిన్‌లో 'ఏఐ మోడ్' అనే సరికొత్త ఫీచర్‌ను విస్తృతంగా అందుబాటులోకి తెచ్చింది. శక్తివంతమైన జెమిని 2.5 సిస్టమ్‌పై పనిచేసే ఈ ఫీచర్, ఇకపై ఇంగ్లిష్ భాష వినియోగదారులందరికీ లభించనుంది. దీని కోసం ప్రత్యేకంగా సెర్చ్ ల్యాబ్స్‌లో సైన్ అప్ చేయాల్సిన అవసరం లేదు.ఇప్పటివరకు ప్రయోగాత్మకంగా కొద్దిమందికి మాత్రమే అందుబాటులో ఉన్న ఈ ఏఐ మోడ్‌ను, యూజర్ల నుంచి వచ్చిన అద్భుతమైన స్పందన కారణంగా త్వరగా అందరికీ విడుదల చేస్తున్నట్లు నివేదికలు తెలుపుతున్నాయి. రానున్న రోజుల్లో భారత్‌లోని యూజర్లకు గూగుల్ యాప్‌లోని సెర్చ్ బార్‌లో ఈ ఫీచర్ కనిపించనుంది. సంప్రదాయ సెర్చ్‌లో ఏదైనా విషయం గురించి తెలుసుకోవాలంటే అనేక వెబ్‌సైట్ల లింకులు తెరిచి, సమాచారాన్ని మనమే క్రోడీకరించుకోవాల్సి వచ్చేది. ఈ సమస్యకు ఏఐ మోడ్ పరిష్కారం చూపుతుంది.ఈ కొత్త విధానంలో, యూజర్లు తమ ప్రశ్నలను మరింత సహజంగా అడగవచ్చు. ఉదాహరణకు, "ఎక్కువ సామాగ్రి లేకుండా, ఇంట్లోనే 6-8 ఏళ్ల పిల్లలు ఆడుకోవడానికి మంచి యాక్టివిటీస్ ఏంటి?" వంటి సంక్లిష్టమైన ప్రశ్నలను ఒకేసారి అడిగినా, ఏఐ మోడ్ వాటన్నింటినీ ప్రాసెస్ చేసి, ఒకేచోట స్పష్టమైన సమాధానం అందిస్తుంది.ఇంతేకాకుండా, ఒకసారి అడిగిన ప్రశ్నకు కొనసాగింపుగా మరిన్ని వివరాలు తెలుసుకోవచ్చు. సంభాషణను గుర్తుంచుకోవడం దీని ప్రత్యేకత. అలాగే, వాయిస్ కమాండ్స్ ద్వారా చేతులు వాడకుండానే సమాచారం పొందవచ్చు. గూగుల్ లెన్స్ ద్వారా ఫోటోలు తీసి వాటి వివరాలు తెలుసుకోవడం వంటి అదనపు ప్రయోజనాలు కూడా ఉన్నాయి. ఈ మార్పుతో గూగుల్ సెర్చ్ అనుభవం మునుపటి కంటే వేగంగా, సులభంగా, మరింత ప్రభావవంతంగా మారనుంది.

## ఎమ్మెల్సీ యాదవ రెడ్డిని కలిసిన మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ ఉపేందర్ రెడ్డి



**తెలంగాణ సేన :** ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి జన్మదినం సందర్భంగా గురువారం వారి స్వగృహంలో గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ఉపేందర్ రెడ్డి, నాయకులు సుధాకర్ రెడ్డి, మహిపాల్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి సౌమ్యుడుగా రాజకీయ చాణుక్యునిగా మంచి గుర్తింపు పొంది అందరి మన్నన పొందుతూ మంచి గుర్తింపు తెచ్చుకున్న డాక్టర్ యాదవ రెడ్డి ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరుకోవడం జరిగిందని అన్నారు

## ఆలయ డైరెక్టర్లకు ఘన సన్మానం



**తెలంగాణ సేన :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండల ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు జగ్గయ్యగారి శేఖర్ నాచారం దేవస్థానం డైరెక్టర్ గా, ప్రజ్ఞాపూర్ కు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గుండు లక్ష్మణ్ కొండ పోచమ్మ దేవస్థానం డైరెక్టర్ గా ఎన్నికైన సందర్భంగా గురువారం గజ్వేల్ లో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు, పద్మశాలి సంఘం పట్టణ యువజన అధ్యక్షుడు ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో గజ్వేల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ కాంగ్రెస్ నాయకుల తో కలిసి జగ్గయ్య గారి శేఖర్ కు, గుండు లక్ష్మణ్ కు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా సర్దార్ ఖాన్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం ఉంటుందని, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ రాబోయే ఎన్నికల్లో ఎక్కువ స్థానాలు కైవసం చేసుకుంటుందని,ఎన్నికల్లో ఇచ్చిన హామీలు దశలవారీగా అమలు చేస్తూ ప్రజల ఆదరణ పొందుతున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో మంచి ఆదరణ ఉన్నదని, రాబోయే స్తానిక సంస్థల ఎన్నికలకు కాంగ్రెస్ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గాడిపల్లి శ్రీనివాస్, ఉడెం శ్రీనివాస్ రెడ్డి, గుంటుకు శ్రీనివాస్,అజార్, గాజుల శ్రీనివాస్,అరుణ్ తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు,పలుకలు నోటు పుస్తకాలు పంపిణీ



**తెలంగాణ సేన :** సిద్దిపేట జిల్లా కుకునూర్ పల్లి మండలం మేదినిపూర్ పాఠశాలలో పనిచేస్తున్న తిరుమల వెంకటరమణ ఉపాధ్యాయుడు తన తండ్రి యొక్క జ్ఞాపకార్థం విద్యార్థిని విద్యార్థులకు పలకలు, బలపాలు ,మరియు నోట్ పుస్తకాలు అందజేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి బి .సత్తయ్య పాల్గొని వారు మాట్లాడుతూ టీచర్ వెంకటరమణ విద్యార్థిని విద్యార్థులకు పలుకలు నోటు పుస్తకాలు అందజేయడం అభినందనీయమని ప్రతి ఒక్కరూ సేవా భావం కలిగి ఉండాలని కోరుకుంటూ విద్యార్థినీ విద్యార్థులు ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు,ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేష్, వెంకటలక్ష్మి , విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ ఆశయం, సిద్ధాంతాలు, నిర్మాణం, నాయకత్వం

### ఇవన్నీ మన శ్వాసలో ధ్యాసలో ఉండాలని నమ్మే నాయకులు ఎంతోమంది ఉన్నారు.

### ఒబేదుల్లా కొత్వాల్ తెలంగాణ రాష్ట్ర మైనారిటీ కార్పోరేషన్ చైర్మన్





**తెలంగాణ సేన :** ఈరోజు మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగాసమీక్షా సమావేశాలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఇంచార్జ్, %రాజ% మెంబెర్ శ్రీ జె. కుసుమ కుమార్ గారికి సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కొత్వాల్ గారు మాట్లాడుతూ అధికారంలోకి వస్తేనే పదవులు వస్తాయన్న ఆశతో కాదు%ా% పార్టీ సిద్ధాంతాల పట్ల నిబద్ధతతోనే పనిచేశాం" నాకు విద్యార్థి దశ నుండి రాజకీయ అనుభవం ఉంది. అప్పటినుంచి పార్టీ సేవలో కొనసాగుతున్నాను. అలాగే, జిల్లా లో ఎంతోమంది కార్యకర్తలు, నాయకులు కూడా కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాల కోసం, పార్టీ నిర్మాణం కోసం నిరంతరం పనిచేస్తున్నారు. జిల్లా స్థాయిలో పార్టీ ఇంకా బలపడాలంటే, ఒక బలమైన మరియు నిబద్ధతగల జిల్లా కార్యవర్గం అవసరం. ఇందులో భాగంగా వైస్ ప్రెసిడెంట్లు, జనరల్ సెక్రటరీలు వంటి పదవులు పొందే వ్యక్తులు పార్టీ సిద్ధాంతాలు, నిర్మాణంపై అవగాహన కలిగి ఉండాలి. పార్టీకి అంకితభావంతో పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు, దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి గారు, నారాయణపేట్ ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి గారు, మరియు జిల్లా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసిన భూమిరెడ్డి హనుమంత రెడ్డి




**తెలంగాణసేన :** ఇరిగేషన్ ఆయకట్టు అభివృద్ధి శాఖ పౌర శాఖల మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి సమక్షంలో నిర్వహించిన కృష్ణానది జలవిహాదాలు, కాలేశ్వరం ప్రాజెక్టు సమస్యలపై ప్లాంటేషన్లు కార్యక్రమంలో భాగంగా గురువారం టీపిసిసి అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు సమక్షంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన భూమిరెడ్డి హనుమంత రెడ్డి,ఆకుల ప్రభాకర్. తూముకుంట విష్ణువర్ధన్ రెడ్డి జయల వేణుగోపాల్ డాక్టర్ శీను. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు పరుస్తున్న అభివృద్ధి పనుల గురించి ప్రజలకు తెలియజేసి స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా ముందుకు సాగడం జరుగుతుందని అన్నారు.

## దశదినకార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి సి లక్ష్మారెడ్డి కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జయపాల్ యాదవ్



**తెలంగాణ సేన న్యూస్ జులై 10 :** మిడ్జిల్ మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మన్యం వెంకటరెడ్డి గారు ఇటీవలనే మరణించారు ఈ సందర్భంగా నిన్న మిడ్జిల్ మండల ఎం వి ఎస్ గార్డెన్ లో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు వెంకట్ రెడ్డి గారి దశదిన కార్యక్రమంలో మాజీ మంత్రి లక్ష్మారెడ్డి గారు కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జయపాల్ యాదవ్ పాల్గొని వెంకట్ రెడ్డి గారి చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు ఈ సందర్భంగా వారి ఆత్మ శాంతికి పవిత్రం కలగాలని వాళ్లు ప్రార్థించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సుదర్శన్ మాజీ జెడ్పిటిసి శశిరేఖ బాలు మండల పార్టీ అధ్యక్షులు పాండు యాదవ్ వివిధ పార్టీల నాయకులు వారి అభిమానులు పాల్గొన్నారు

## శ్రీ సాయిబాబా ను దర్శించుకున్న మర్రి శశిధర్ రెడ్డి



**బన్సీలాల్ పేట్, జూలై 10 :** గురు పౌర్ణమి సందర్భంగా బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యుడు మర్రి శశిధర్ రెడ్డి గురువారం పద్మారావునగర్ లోని ఆలయంలో శ్రీ షిర్డీ సాయిబాబాను దర్శనము చేసుకొని తరువాత సద్గురు డాక్టర్ సాయికుమార్ బాబా ఆశీర్వాదమును తీసుకొన్నారు.

# పెన్షన్ అమలులో పారదర్శకత పాటించాలి

### గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో చేయూత పింఛన్ ల పై అవగాహన

### ఎంపీడీవో లు, మున్సిపల్ కమిషనర్ లు ,గ్రామపంచాయతీ సెక్రటరీ లు ,వార్డు ఆఫీసర్ లు ,బిల్ కలెక్టర్ లు ,పోస్టల్ శాఖ సిబ్బంది ,సెక్షన్ అధికారులకు ఫ్లాగ్ షిప్ కార్యక్రమంలో కలెక్టర్ హనుమంతరావు




**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్ ,జూలై 10.:** పెన్షన్ లు అమలులో పారదర్శకత పాటించాలి అని, కలెక్టర్ హనుమంతరావు అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టరేట్ లో గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో, చేయూత పింఛన్ ల పై అవగాహన కార్యక్రమానికి ఎంపీడీవో లు మున్సిపల్ కమిషనర్ లు ,గ్రామపంచాయతీ సెక్రటరీ లు, వార్డు అధికారులు, బిల్ కలెక్టర్ లు ,పోస్టల్ శాఖ సిబ్బంది, సెక్షన్ అధికారులు పాల్గొన్న కార్యక్రమంలో కలెక్టర్ పలు సూచనలు చేశారు .ప్రభుత్వం అమలు చేస్తున్న ఫ్లాగ్ షిప్ కార్యక్రమంలో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు పనులు త్వరగా పూర్తి చేసేలా సంబంధిత అధికారులు చొరవ తీసుకోవాలని సూచించారు. సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పేదలకు ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమాన్ని ఎంపీడీవోలు,ఎంపీ ఓలు, ఏ.ఈ.ఓ,పంచాయతీ సెక్రటరీ లు, మున్సిపల్ కమిషనర్ లు తమ పరిధిలో ఉన్న లబ్ధిదారుల ఇంటి పనులు త్వరగా పూర్తి చేసుకునేలా కృషి చేయాలన్నారు. ఇంకా ఇండ్ల నిర్మాణం మొదలు పెట్టని ప్రతి ఇంటికి వెళ్లి ఇల్లు ఎందుకు కట్టు కోలేదో తెలుసుకొని ఆర్థికంగా ఇబ్బందులు ఉంటే మహిళా సంఘాల ద్వారా రుణాలు ఇప్పించి ఇంటి పనులు మొదలు చేయించాలన్నారు. ప్రతి సోమవారం లబ్ధిదారుల ఖాతాలో డబ్బులు జమ చేయడం జరుగుతుందన్నారు. ఇల్లు కట్టే మేస్త్రి లతో మాట్లాడి తక్కువ ధరతో ఒకే రేటు తో ఇల్లు కట్టేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఇసుక, చువ్వ, కంకర, ఇటుకలు , సిమెంటు తదితర మెటీరియల్ ను లబ్ధిదారులకు తక్కువ ధరకు వచ్చేలా యాజమాన్యంతో మాట్లాడి సహకరించాలన్నారు. అన్ని సదుపాయాలను సద్వినియోగం చేసుకుంటూ లబ్ధిదారుల ఇళ్లు త్వరగా పూర్తి అయ్యేలా ప్రతి ఒక్క అధికారి పర్యవేక్షించి ఇండ్ల నిర్మాణపు పనులు పూర్తయ్యేలా చూడాలన్నారు. అవగాహనా కార్యక్రమానికి హాజరైన గోపాల్ రావు డైరెక్టర్ (పెన్షన్), టెక్నికల్ టీమ్ చేయూత పింఛన్ల అమలు విధానంపై సమగ్రమైన అవగాహన కల్పించారు. పింఛన్ ల పంపిణీలో ఎదురయ్యే సాంకేతిక సమస్యలు, పోర్టల్ పరంగా తలెత్తే సమస్యల పరిష్కార మార్గాలు వివరించారు. స్వచ్ఛ భారత్ మిషన్, స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ 2025, వనమహోత్సవం 2025 లాంటి ముఖ్యమైన కార్యక్రమాలపై అధికారులతో చర్చించారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు , జిల్లా పరిషత్ సీఈవో శోభారాణి ,జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి ,పాల్గొన్నారు.

# స్థలాలు ఇచ్చే వరకు పోరాటం ఆగదు

### గూడు లేని పేదలు వేసుకున్న గుడిసెలను కూల్చి తగలబెట్టడం దుర్మార్గం

### ఇండ్ల ప్లాట్ల కై కలెక్టరేట్ ముట్టడి

### పట్టణంలో నిరుపేదల ప్రదర్శన

### 20వ తేదీ వరకు సమస్య పరిష్కరించకపోతే ఉద్యమ కార్యాచరణ

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండీ జహంగీర్




**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్, జూలై 10. :** పట్టణంలోని నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇచే వరకు పోరాటం ఆగదు అని ,సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం డి జహంగీర్ హెచ్చరించారు. గురువారం ఇండ్లు లేని నిరుపేదల తో పట్టణంలో భారీ ప్రదర్శనగా వెళ్లి, సిపిఎం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడించారు. జిల్లా సిపిఎం పార్టీ కార్యాలయం ఆఫీసు నుంచి కలెక్టరేట్ వరకు ప్రదర్శనలో పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ ఆధ్వర్యంలో ఇండ్ల స్థలాలను ఇవ్వాలి అని నినాదించు కుంటూ సాగింది. కలెక్టర్ బయటకు రావాలి అని నినాదాలు చేయడంతో పోలీసులు జోక్యంతో అదనపు కలెక్టర్ ఛాంబర్ కి ముఖ్య నాయకులను తీసుకువెళ్లి సమస్యలను విన్నవించి అనంతరం వినతిపత్రం సమర్పించారు .సర్వే నెంబర్ 700 లో ప్రభుత్వ భూమిని సర్వే చేపట్టిన అనంతరం పేదల అందరికీ ఇచే ప్రయత్నం చేస్తానని అదనపు కలెక్టర్ హామీ ఇవ్వడంతో ధర్నా కార్యక్రమాన్ని విరమించారు.సందర్భంగా ఎండి జహంగీర్ మాట్లాడుతూ, పట్టణంలోని ముగ్దుంపల్లి రోడ్ లో గల సర్వే నంబర్ 700 లో 2005 లో 105 మంది పేదలకు ఇళ్ల స్థలాల పట్టాలు ఇచ్చి నేటికి 20 సంవత్సరాలు గడుస్తున్న స్థలాలు కేటాయించ లేకపోవడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. పేద ప్రజల పట్ల పాలకులకు చిన్న చూపు చూస్తున్నారని మండిపడ్డారు.అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సమస్యలు పరిష్కరిస్తుంది అని ఆశగా ఎదురుచూసిన ప్రజలు నిరాశ మిగులుతుంది అన్నారు. గూడు లేక గుడిసెలు వేస్తే వాటిని కూల్చి తగలబెట్టడం ప్రభుత్వ దుర్మార్గమైన చర్య అని వెంటనే పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ నెల 20 వ తేదీ వరకు వేచి చూసి అనంతరం ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామని తెలియజేశారు. సిపిఐ ఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, బట్టుపల్లి అనురాధ లు మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల మేరకు అధికారులు, పోలీసులు నిరుపేదల పట్ల వ్యవహరిస్తున్న వైఖరి దారుణమని ధ్వజమెత్తారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం వైఖరే కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పట్ల వ్యవహరిస్తుందని దుయ్యబట్టారు.కార్యక్రమంలో సిపియం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం, దాసరి పాండు, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు గంధమల్ల మాతయ్య, కల్లూరి నాగమణి, పట్టణ నాయకులు బర్ల వెంకటేష్, వల్దాసు అంజయ్య, కొత్త లక్ష్మయ్య, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు, డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం, రజక సంఘం జిల్లా కార్యదర్శి వడ్డే మాన వెంకటేష్ పట్టణ నాయకులు ఈర్లపల్లి రాహుల్, నరాల నరసింహ, వల్దాసు జంగమ్మ, కొత్త లలిత, అర్బన్ కాలనీ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు, ఎండి రియాజ్, ఎండి సాజిద్, భూ పోరాట కమిటీ కన్వీనర్ దొడ్డి శంకర్, ఇక్కుర్తి సుజాత, ఇక్కుర్తి కళావతి, పోలిశెట్టి మంజుల, కన్నెబోయినా అరుణ, నారకాలమ్మ, అండ బోయిన కృష్ణవేణి, నాగమణి, వరలక్ష్మి, బై శెట్టి మంజుల, సత్తెమ్మ, రంగపురం స్రవంతి, తదితరులు పాల్గొన్నారు.

# ఆచార్య దేవోభవను సార్థకం చేసేలా గురుపూజోత్సవం



**ముధోల్, జులై 10(తెలంగాణ సేన న్యూస్ ):** ముధోల్ మండల కేంద్రములోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో వ్యాస పౌర్ణమి (గురు పౌర్ణమి) సందర్భంగా శ్రీ సరస్వతీ విద్యాపీఠం నిర్మల్ జిల్లా కార్యదర్శి పురస్తు గోపాల్ కిషన్ పాల్గొని వ్యాస మహర్షి- సరస్వతీ మాత, ఓంకారం, భరతమాత చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతిని వెలిగించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని మార్గదర్శనం చేస్తూ గురువే బ్రహ్మ-గురువే విష్ణు-గురువే మహేశ్వరుడు, గురువే ఆ పర బ్రహ్మ అని అందుకే మాతృ దేవోభవ, పితృ దేవో భవ తర్వాత స్థానం ఆచార్యునికి లభించిందని, ఇతిహాస, పురాణాలలో మన హిందూ సంస్కృతి సాంప్రదాయాలలో గురువుకు గొప్ప స్థానం ఉందని, గురువు శిష్యునిలోని అంధకారాన్ని తొలగించి వెలుగులు నింపుతాడని గురువే లేకపోతే ఈ విశ్వమంతా చీకటిదై ఉండేదని పేర్కొన్నారు. గురువు చెప్పిన మార్గంలో నడిచి గొప్ప ఖ్యాతిని గడించిన వారందరిని గుర్తు చేస్తూ పిల్లలకు హితబోధ చేశారు. ఈ కార్యక్రమంలో ఆచార్యులు వారికి విద్యాబుద్ధులు అందించి ఇంతటి ప్రయోజకులని చేసిన గురువులను ఆహ్వానించి వారికి ఘనంగా సత్కరించారు. శిష్యుల ద్వారా సన్మానం అందుకున్న వారిలో భుజంగ్ గంగారాం(విశ్రాంత మండల విద్యాశాఖాధికారి) , మంత్రి వార్ సాయన్న (విశ్రాంత ప్రధానోపాధ్యాయులు), గీత గారు (జెడ్ పి హెచ్ ఎస్ - బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయులు), పురస్తు గోపాల్ కిషన్ (విశ్రాంత ఉపాధ్యాయులు), మెట్టోల్ల సాయినాథ్ (సంగీతం మాస్టర్), జంబుల సాయిప్రసాద్ ( లెక్చరర్) ఉన్నారు. ఈ సందర్భంగా వీరందరూ ఆనందాన్ని వ్యక్తం చేస్తు విద్యార్థులకు మార్గదర్శనం చేశారు. వీరికి పాఠశాల తరుపున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కార్యదర్శి వేదపాఠక్ నిశికాంత్, సభ్యులు కంది దత్త్రాత్రి, ప్రధానాచార్యులు సారథి రాజు, అకాడమిక్ ఇంచార్జీ స్వప్న శర్మ, ఆచార్యులు విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు కూడా వారికి విద్యాబుద్ధులు నేర్పుతున్న ఆచార్యుల గణానికి బహుమతులు అందించారు.

## బాలశక్తి కరపత్రాలను ఆవిష్కరించిన ఎమ్మెల్యే



**ముధోల్:జూలై 10(తెలంగాణ సేన న్యూస్) :** బైంసా పట్టణంలోని ఎమ్మెల్యే రామారావు పటేల్ చేతులమీ దుగా బాలశక్తి కరపత్రాలను డిప్యూటీ డిఎంహెచ్ఓ ఆకాష్, ఆసుపత్రి సిబ్బందితో కలిసి గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మా ట్లాడుతూ విద్యార్థులకు ఆరో గ్య, ఆర్థిక సామాజిక సామ ర్థ్యాలను నైపుణ్యాల పెంపు నకు ప్రవేశపెడుతున్న బాలశక్తి కార్యక్రమంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిం చే విద్యార్థులకు వైద్య పరీక్ష లను ఎప్పటికప్పుడు చేయాల ని డిఎంహెచ్ఓ కు సూచించా రు. ఈ సందర్భంగా ఇటీవల బైంసా డివిజన్ నూతన డి ప్యూటీ డిఎం హెచ్ఓ గా బాధ్య తలను చేపట్టిన డాక్టర్ఆకాష్ ఎమ్మెల్యే మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్ర మంలో డాక్టర్ మతిన్, పిపిసి ఎస్ డైరెక్టర్ ధర్మపురి సుదర్శన్ ఆరోగ్య సిబ్బంది గడ్డం సుభాష్ తో పాటు తదితరులున్నారు.

## కంపెనీ ప్రమాదంలో గాయపడిన కార్మికుడి ని పరామర్శించిన బండ్రు శోభారాణి



**భువనగిరి ప్రతినిధి ,తెలంగాణ సేన న్యూస్,జూలై 10:** ప్రీమియర్ ఎక్స్ ప్లోజివ్ కంపెనీలో పి ఆర్ డి సి సెక్షన్ 2 లో జరిగిన ప్రమాదంలో గాయపడ్డ గుజ్జ బాల్ రాజ్ ను రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి పరామర్శించారు. జిల్లాలోని యాదగిరిగుట్ట మండలం పెద్ద కందుకూరు కంపెనీలో జరిగిన ప్రమాదం లో గాయపడిన తాళ్ల గూడెం గ్రామానికి చెందిన కార్మికుడికి సికింద్రాబాద్ లోని యశోద ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందించాలని అన్నారు.

## ఎయిమ్స్ లో జర్నలిస్టులకు హెల్త్ వెల్నెస్ సెంటర్

### టి జే యు ఆధ్వర్యంలో ఎంపీ చామల కు వినతి పత్రం



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్, జూలై 10. :** బీబీనగర్ లోని ఎయిమ్స్ ఆస్పత్రిలో జర్నలిస్టులకు వెల్నెస్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని టీజేయు ఆధ్వర్యంలో ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. గురువారం భువనగిరి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు షానూర్ బాబా ఆధ్వర్యంలో అందజేశారు .అందుకు ఎంపీ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## రూ .2 లక్షల ఎన్ఓసి చెక్ అందజేసిన ఎమ్మెల్యే కుంభం



**భువనగిరి ప్రతినిధి ,తెలంగాణ సేన న్యూస్ ,జూలై 10. :** సంగు లిఖిత కు రెండు లక్షల రూపాయల ఎన్ఓసీ చెక్కును ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అందజేశారు. గురువారం వలిగొండ మండలం అరూర్ గ్రామానికి చెందిన లిఖిత క్యాంప్ కార్యాలయంలో అందజేశారు .కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చి ట్టెడి జనార్దన్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు బండారు నరసింహారెడ్డి, మత్స్య గిరి గుట్ట ధర్మకర్త బండి రవికుమార్, మాజీ సర్పంచ్ పోలేపాక చెమ్మయ్య, కొత్త నర్సిరెడ్డి పాల్గొన్నారు,

## ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు



**ముధోల్ :జులై10(తెలంగాణ సేన న్యూస్):** మండల కేంద్రమైన ముధోల్ లోని రబింద్ర పాఠశాలలో గురు వారం గురు పౌర్ణమి వేడుకల ను ఘనంగా నిర్వహించారు. పాఠశాలలోముందుగా వేద వ్యాస మహర్షి చిత్రపటా నికి పూజల ను చేసి జ్యోతిని వెలిగించారు. ఈ సంద ర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ అసంవర్ సాయినాథ్ మాట్లాడుతూ ఆది గురువైన వేద వ్యాసుని అసలు పేరు కృష్ణద్వైపాయ నుడని, వేదాలను నాలుగు భాగాలుగా విభజించి వేద వ్యా సుడయ్యాడన్నారు . వేణలతో పాటూ మహాభారతం, భాగవ తం,అష్టాదశపురాణాలు రచిం చింది వ్యాసుడని పేర్కొన్నారు. ఆయన అందించిన ఆధ్యాత్మిక వారసత్వం కారణంగానే వ్యా సుడిని ఆది గురువుగా కొలు స్తారు. వ్యాసుడి పుట్టిన రోజైన ఆషాడ పౌర్ణమిని గురు పౌర్ణ మిగా, వ్యాస పౌర్ణమిగా జరు పుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రాజేందర్, డైరెక్టర్ పోతన్న యాదవ్, భీమ్ రావు దేశాయ్, ప్లే స్కూల్ ఇంచార్జ్ హేమలత, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సమాజ సేవలో ముందు వరుసలో ఉంటాం

### రోటరీ పలు గుల నాగేశ్వరరావు



**భువనగిరి ప్రతినిధి ,తెలంగాణ సేన న్యూస్, జూలై 10. :** సమాజ సేవలో ముందు వరుసలో ఉంటాం అని, రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి అధ్యక్షులు పలు గుల నాగేశ్వరరావు వెల్లడించారు. గురువారం రోటరీ డిసిగ్నేటెడ్ డే సందర్భంగా, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అర్బన్ కాలనీలో మాతా శిశు సంరక్షణ ప్రోగ్రాం కింద పదిమంది గర్భిణీ స్త్రీలకు,రూ. 25 వేల విలువగల పౌష్టికాహార కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మనోహర్ చేతుల మీదుగా అందజేశారు. కోడిగుడ్లు ఇతరముల తో కూడిన పదార్థాలను , రోటరీ సభ్యులు చిన్న లక్ష్మణ్, కందారు రమేష్ బాబు ల సహకారంతో అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఉప వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. యశోద , వైద్య అధికారి డా. నిరోషా తో పాటు రోటరీ మాజీ అధ్యక్షులు శెట్టి బాలయ్య యాదవ్, మంచికంటి వెంకటేశం, బండారు శ్రీనివాసరావు, కరిపే నర్సింగ్ రావు, ఎన్నికైన అధ్యక్షులు కూచిపట్ల సత్యనారాయణ రెడ్డి , కార్యదర్శి తవిటి వెంకటనారాయణ , ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ లు, సిబ్బంది, ఆశ వర్కర్ లు , గర్భిణీ స్త్రీల కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# సైకిల్ సవారీకి సిద్ధమా?



ఆరోగ్యం కోసం.. ఆనందం కోసం ఇప్పుడు చాలామంది సైకిల్ యాత్రలు చేస్తున్నారు. అబ్బాయిలే కాదు.. అమ్మాయిలూ రెండు చక్రాలపై సవారీకి ఆసక్తి చూపుతున్నారు. అందులోనూ ఒంటరిగా ప్రయాణించడానికీ ముందుకొస్తున్నారు. ఇలాంటి యాత్రలతో ప్రకృతిని ఆస్వాదించడంతోపాటు సరికొత్త అనుభవాలను మూట గట్టుకుంటున్నారు. అయితే.. సైక్లింగ్ యాత్రలో అనేక సవాళ్లు ఎదురవుతాయని నిపుణులు అంటున్నారు. అందుకే.. సోలో సైక్లింగ్ చేపట్టేముందు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. సోలో సైక్లింగ్‌కు వెళ్లేముందు.. సైకిల్ కండిషన్‌ను ఒకటికి రెండుసార్లు చూసుకోండి. అవసరమైతే టైర్లు, బ్రేకులు సహా ఇతర విడిభాగాలను మార్చుకోండి. హెల్మెట్లు, గ్లవ్స్‌తోపాటు ప్రథమ చికిత్స కిట్‌ను వెంట ఉంచుకోండి. రాత్రిపూట ప్రయాణించాల్సిన అవసరం ఏర్పడవచ్చు. కాబట్టి, సైకిల్ ముందు, వెనుక లైట్లతోపాటు రిఫ్లెక్టర్లనూ అమర్చుకోండి. సైకిల్ యాత్ర చేయాలంటే ఆరోగ్యంతోపాటు ఫిట్‌నెస్ కూడా ముఖ్యమే. కాబట్టి, మీరు సంపూర్ణ ఆరోగ్యంగా ఉన్నారని నిర్ధారించుకోండి. లేకుంటే.. తగినంత విశ్రాంతి తీసుకోండి. పూర్తిస్థాయిలో ఫిట్‌నెస్ సాధించినప్పుడే.. ప్రయాణానికి సిద్ధమవ్వండి. దారిలో బలవర్ధకమైన ఆహారం తీసుకోండి. హైడ్రేటెడ్‌గా ఉండేందుకు తగినన్ని నీళ్లు తాగుతూ ఉండండి. ఎక్కడికి వెళ్లాలి? ఏ మార్గం గుండా వెళ్లాలి? ఎక్కడ బస చేయాలి? అనే విషయాలను ముందుగానే నిర్ణయించుకోండి. ఇక మీరు ప్రయాణించే మార్గం గురించి సంపూర్ణ అవగాహన ఉండాలి. రోడ్ల స్థితిగతులు, ట్రాఫిక్, వసతి సౌకర్యాలు ఇతర అంశాల గురించి క్షుణ్నంగా తెలుసుకోండి. వాతావరణ పరిస్థితుల గురించి తెలుసుకోవడానికి తాజా వాతావరణ సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందించే యాప్స్‌ను మీ ఫోన్‌లో ఇన్‌స్టాల్ చేసుకోండి. భద్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వండి. టూర్‌కు సంబంధించిన అన్ని విషయాలను కుటుంబసభ్యులతో పంచుకోండి. ఎక్కడినుంచి ఎక్కడికి ప్రయాణిస్తున్నారు? ఎక్కడెక్కడ విశ్రాంతి తీసుకుంటారు? లాంటి సమాచారాలను ముందే తెలియజేయండి. అవసరమైన వస్తువులను మాత్రమే ప్యాక్ చేయండి. ఏమైనా మర్చిపోతే.. దారిలో కొనుగోలు చేయవచ్చు. కాబట్టి.. ప్రతిదీ తీసుకెళ్లాల్సిన అవసరం లేదు. ఫోన్ కోసం పోర్టబుల్ చార్జర్, పోర్టబుల్ వైఫై హాట్‌స్పాట్, లోకల్ మ్యాప్స్, జీపీఎస్ పరికరాలు వెంట ఉంచుకోండి. రాత్రిపూట సైక్లింగ్ చేయాల్సి వస్తే.. అందుకు తగిన దుస్తులను ధరించండి. ఇక సైకిల్‌కు సంబంధించిన ప్రాథమిక మరమ్మతులను నేర్చుకోండి. చిన్నచిన్న సమస్యలు ఎదురైతే.. మీరే రిపేర్ చేసుకునేలా ఉండాలి. దీనివల్ల సమయం ఆదా కావడంతోపాటు ఒత్తిడి ఉండదు. అందుకోసం వివిధ అవసరాలకు ఉపయోగపడే మల్టీ టూల్‌ను వెంట ఉంచుకోండి.

## ఈ దుంపను చాలా మంది తేలిగ్గా తీసుకుంటారు.. కానీ దీంతో కలిగే లాభాలు ఏమిటో తెలుసా..?



ప్రకృతిలో మనకు అనేక రకాల దుంపలు అందుబాటులో ఉన్నాయి. ఒక్కో దుంప ఒక్కో ప్రత్యేకతను కలిగి ఉంటుంది. వాటిల్లో కంద కూడా ఒకటి. దీన్నే పులగంద అని కూడా అంటారు. ఆంగ్లంలో ఎలిఫెంట్ ఫుట్ లేదా ఎలిఫెంట్ యామ్ అని పిలుస్తారు. దీంతో అనేక రకాల వంటకాలను చేస్తుంటారు. కంద పులుసు, వేపుడు, టమాటా కూర వంటివి చేసి తింటారు. ఈ దుంప వాస్తవానికి ఎంతో రుచిగా ఉంటుంది. అయితే దీన్ని వండే ముందు బాగా కడగాల్సి ఉంటుంది. మీద ఉండే పొట్టు తీసి బాగా కడిగి అప్పుడే వండాలి. కందను ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలను పొందవచ్చు. మన శరీరానికి కావల్సిన అనేక పోషకాలు ఇందులో ఉంటాయి. ఈ దుంపల్లో క్యాలరీలు చాలా తక్కువగా ఉంటాయి. అనేక రకాల పోషకాలు లభిస్తాయి.

**జీర్ణ వ్యవస్థకు..**

100 గ్రాముల ఉడకబెట్టిన కందలో చాలా తక్కువ మొత్తంలో క్యాలరీలు ఉంటాయి. అలాగే సంక్లిష్టమైన పిండి పదార్థాలు, ఫైబర్, ప్రోటీన్లు, విటమిన్లు బి6, సి, బి9, బి1, బి2, బి3లతోపాటు పొటాషియం, మెగ్నిషియం, ఫాస్ఫరస్, ఐరన్, జింక్, కాపర్, మాంగనీస్, ఫ్లేవనాయిడ్స్, ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు ఈ దుంపల్లో సమృద్ధిగా ఉంటాయి. కందను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల ఫైబర్ సమృద్ధిగా లభిస్తుంది. ఇది జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. మలబద్దకం తగ్గేలా చేస్తుంది. కంద ప్రీ బయోటిక్ ఆహారంగా కూడా పనిచేస్తుంది. అంటే దీన్ని తింటే మన జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుందన్నమాట. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. కందను తింటే అజీర్తి ఉండదు. గ్యాస్ తగ్గిపోతుంది. పైల్స్ ఉన్నవారికి కంద ఎంతగానో మేలు చేస్తుంది. జీర్ణాశయం, పేగుల్లో ఉండే అల్సర్లు కూడా నయమవుతాయి.

**షుగర్, కొలెస్ట్రాల్‌కు చెక్..**

కంద గ్లైసీమిక్ ఇండెక్స్ చాలా తక్కువగా ఉంటుంది. పేరుకు దుంప అయినప్పటికీ దీన్ని తింటే రక్తంలో షుగర్ స్థాయిలు పెరగవు. పైగా కందలో ఆల్లన్‌టోయిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది శరీరం ఇన్సులిన్‌ను మెరుగ్గా ఉపయోగించుకునేలా చేస్తుంది. దీంతో షుగర్ స్థాయిలు తగ్గుతాయి. డయాబెటిస్ అదుపులో ఉంటుంది. డయాబెటిస్ ఉన్నవారికి కంద ఎంతగానో మేలు చేస్తుంది. కందలో అధికంగా ఉండే ఫైబర్ మన శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది. కందలో ఉండే ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. శరీరంలో సోడియం స్థాయిలను నిర్వహిస్తాయి. దీంతో కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గడంతోపాటు రక్త సరఫరా మెరుగు పడుతుంది. బీపీ తగ్గుతుంది. హైబీపీ, గుండె జబ్బులు ఉన్నవారికి కంద ఎంతగానో మేలు చేస్తుంది.

**బరువు తగ్గేందుకు..**

పేరుకు దుంప అయినప్పటికీ కందను తింటే చాలా తక్కువగా క్యాలరీలు లభిస్తాయి. పైగా ఇందులో ఫైబర్ అధికంగా ఉంటుంది. అందువల్ల కందను తింటే ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. కడుపు నిండిన భావనతో ఉంటారు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. కందను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల బరువు తగ్గాలనుకునే వారికి ఎంతగానో మేలు జరుగుతుంది. దీంతో బరువును నియంత్రణలో ఉంచుకోవచ్చు. కందలో అనేక సమ్మేళనాలు ఉంటాయి. ఫ్లేవనాయిడ్స్ అధికంగా ఉంటాయి. ఇవి యాంటీ ఇన్ ఫ్లామేటరీ కారకాలుగా పనిచేస్తాయి. వీటి వల్ల శరీరంలో ఉండే వాపులు, నొప్పులు తగ్గిపోతాయి. ముఖ్యంగా ఆర్థరైటిస్ ఉన్నవారికి ఎంతగానో మేలు జరుగుతుంది. కందను తరచూ ఆహారంలో భాగం చేసుకుంటే నొప్పుల నుంచి బయట పడవచ్చు. కందలో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ సి, బీటా కెరోటిన్, ఫినోలిక్ సమ్మేళనాలు అధికంగా ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. క్యాన్సర్, గుండె జబ్బులు రాకుండా చూస్తాయి. రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. ఇలా కందతో మనం అనేక లాభాలను పొందవచ్చు.

# మొక్కతో లుక్!



అపార్ట్‌మెంట్ జీవనశైలి పెరిగాక మొక్కలు కూడా ఇంట్లోకే వచ్చేశాయి. దాంతో ఇంటివారు వాటిని సాధ్యమైనంత అందంగా కనిపించేలా అమర్చుకుంటున్నారు. చక్కని కుండీలను జతచేసి పూల మొక్కలు, క్రోటన్లలాంటివి పెంచుతున్నారు. అయితే పెట్టిన గదికి ఓ ప్రత్యేక ఆకర్షణగా ఇవి కనిపించాలంటే పరిమాణంలో కాస్త పెద్దగా ఉండే రకాలు ఎంచుకోవాలని చెబుతున్నారు గృహాలంకరణ నిపుణులు. అందుకోసం ఏయే మొక్కలు బాగుంటాయో కూడా సూచిస్తున్నారు.

**కార్న్ ప్లాంట్**

ఇంట్లో ఏ గదిలో పెట్టినా ముచ్చటగా కనిపించే వాటిలో కార్న్‌ప్లాంట్ కూడా ఒకటి. గణుపుల కాండంతో ఉండే వీటి ఆకులు పల్చగా పొడవుగా రేకల్లా పెరుగుతూ ఉంటాయి. ఎత్తు పెరుగుతున్న కొద్దీ ఆయా గణుపుల నుంచీ ఆకులు వస్తుంటాయి. సోఫా పక్కన లేదా గదిలో మంచం దగ్గర%‰% ఇలా ఎక్కడ ఉంచినా ఆ చోటుకి మంచి లుక్‌ని తెస్తుందీ మొక్క.

**ఫిడెల్ లీఫ్ ఫిగ్**

పొడవాటి కాండంతో దానిపైన మరింత పొడవైన కొమ్మలతో, వెడల్పాటి ఆకులతో పెరిగే చెట్టు ఫిడెల్ లీఫ్ ఫిగ్. దీనికి ఎండ ఎక్కువగా కావాలి. నీళ్లు కూడా సమయానికి పోయాలి. అయితే దీని నిర్మాణం, ఆకుల ఆకృతిల వల్ల గదిలో ఏ మూల పెట్టినా అక్కడ ఐకాన్‌లా కనిపిస్తుంటుంది.

**రబ్బర్ మొక్క**


మందపాటి మెరిసే ఆకులతో ఉండే రబ్బర్ మొక్క కూడా ఇంటి అలంకరణకు చక్కగా ఉపయోపడుతుంది. ఎత్తుగా వెడల్పాటి ఆకులతో పెరిగే ఇది, గదికి బోల్డ్ స్టేట్‌మెంట్‌లా కనిపిస్తుంది. అంతేకాదు, గాలిని శుద్ధి చేసేందుకూ పనిచేస్తుంది.

**అరేకా పామ్**

సన్నటి పొడవాటి కొబ్బరి, ఈత చెట్ల తరహా ఆకుల నిర్మాణంతో ఉంటుంది అరేకా పామ్. దీన్ని పక్కల నుంచి కత్తిరిస్తూ ఉంటే ఎత్తుగా పెరుగుతూ అందమైన కొమ్మలను ఏర్పర్చుకుని గదికి ఆకర్షణగా మారుతుంది. పెద్దగా ఎండ తగలకపోయినా చక్కగా బతికేస్తుంది.

# గజగజ వణుకుతున్న 'దమ్మున్న' లాబీ!


'సమైక్య రాష్ట్రంలోనే మనం బాగున్నం' అన్నరు ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి. అనడమే కాదు, సమైక్య 'దినాల' కోసం తీవ్రంగా శ్రమిస్తున్నరు. ఆయనకు మోదీ, చంద్రబాబు, రాధాకృష్ణల సంపూర్ణ సహకారం ఉన్నది. రాహుల్ గురించి ఎంత తక్కువ మాట్లాడుకుంటే అంత మంచిది. తనకు మూటలు అందినప్పుడు ఆనందంగా, సరిపోనప్పుడు అలుకగా ఉంటున్నరు. మరిన్ని సంచుల కోసం రేవంత్ మీద ఒత్తిడి పెట్టడాన్ని 'రేవంత్-రాహుల్ మధ్య గ్యాప్'గా చూడకూడదు! సత్యభామ పారిజాత వృక్షం కోసం అలుగుతదే తప్ప కృష్ణుడిపై పగ కాదు కదా! మోదీ, రాహుల్, చంద్రబాబు రాజకీయ నాయకులు. రాజకీయ పార్టీల ప్రతినిధులు. వారు రాజకీయం చేయడం సహజం. రాధాకృష్ణకు ఏం రోగం? 'అక్షరంపై ఆంక్షలా?' అనడానికి ఆయనకున్న విశ్వసనీయత ఏమిటి? పసిబిడ్డ తెలంగాణను, తెలంగాణ శాసనసభ్యులను ఎంత అవమానకరంగా చిత్రించిన్రో మనం మరువగలమా? తెలంగాణ సమాజం ఆగ్రహిస్తే ఏడాదిన్నరకు పైగా బ్యాన్ అయిన విషయం ఆర్కే మరువగలడా? అసలు తెలంగాణ పుట్టుకే ఇష్టం లేదు కదా రాధాకృష్ణకు! డిసెంబర్ 9 ప్రకటన వెనక్కి వెళ్లిపోయినప్పుడు ఆయన సెలబ్రేట్ చేసుకున్నరు. తెలంగాణ బిల్లు పాస్ అయిన రోజు ఆయన ముఖం కందగడ్డలా ఉన్నదని ఆ పత్రిక ఎడిటోరియల్ సిబ్బందే చెప్పిన్రు ఈ వ్యాస రచయితకు. ఇప్పుడేమో తన నిబద్ధతను శ్రీకృష్ణ కమిటీ మెచ్చుకుందని అబద్ధాలు రాస్తడు! 'తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుచేసి రాజకీయ లబ్ధి కూడా పొందాలనుకుంటే కాంగ్రెస్ నాయకులను ముందు పెట్టి, పోరాటం చేయాల్సిందిగా సూచించాల్సింది. ప్రత్యేక రాష్ట్రం కోసం కాంగ్రెస్ పార్టీ పోరాడుతోందని ప్రజల్లో నమ్మకం ఏర్పడ్డాక తెలంగాణ ఇచ్చి ఉంటే మీరు తెలివిగా ఆలోచించారని నమ్మేవాళ్లం' ఇది జైరాం రమేశ్‌తో తాను మాట్లాడిన విషయం అంటూ నిర్లజ్జగా రాసుకున్నడు రాధాకృష్ణ. నవీన ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు మొదటి టర్మ్‌లో ఆయనకు అనధికార సలహాదారు రాధాకృష్ణ. 'ఎన్టీఆర్ పేరు తీసేయండి', 'ఆ నా కొడుకులకు జీతాలు పెంచకండి' అంటూ దర్పం ఒలకబోస్తూ సలహాలు ఇవ్వడం చూడలేదా మనం? మీడియాకు రాజకీయ పార్టీలతో ఏమి పని? పత్రికా స్వేచ్ఛ అంటే ఏ పార్టీలను ఎట్లా తొక్కాలో సలహాలు ఇవ్వడమా? అమిత్ షా ప్రైవేట్‌గా వచ్చి ఎందుకు కలుస్తడు మిమ్మల్ని? మీరు ఎందుకు రాహుల్ గాంధీని కలుస్తరు? వైరి శిబిరాలు అని చెప్పుకొనే రెండు జాతీయ పార్టీలతో ఏకకాలంలో అంటకాగడం రాజకీయ వ్యభిచారం కదా! మీ అందరి లక్ష్యం తెలంగాణ వినాశనమే, సమైక్య పాలన పునఃస్థాపనయే కదా! కాబట్టే, మీ అందరి కొత్త బంటు అయిన రేవంత్ రెడ్డిని అన్ని పార్టీలు, మీడియా సంస్థలు ఏకమై జాకీలు పెట్టి లేపడానికి ప్రయత్నిస్తున్నయి. అయినా లాభం లేకపోగా, రోజురోజుకూ పాతాళంలోకి కూరుకుపోతున్నది రేవంత్ రెడ్డి ప్రభుత్వం. అభివృద్ధి- సంక్షేమం అటకెక్కి, మోసపోయిన గ్రహింపు వచ్చిన జనం నిరసనలు నిత్యకృత్యమైనయి. గ్రామసభలు పోలీసు పహారా లేకుండా సాగడం లేదు. ఇందిరమ్మ ఇండ్ల విషయంలో సొంత పార్టీ కార్యకర్తనే ఆత్మహత్యకు పురిగొల్పే 'ప్రజా పాలన' నడుస్తున్నది. మాజీ నక్సలైట్, మంత్రి సీతక్కకు మావోయిస్టు పార్టీ నుంచే హెచ్చరిక లేఖ అందిందంటే ఈ ప్రభుత్వ సర్వభ్రష్టత అర్థమవుతుంది. ఆంధ్రజ్యోతి కూడా దాచాలన్నా దాగనంత గతకాలపు వెలుగుబీ ఇప్పటి చీకటి ప్రజల అనుభవంలోకి వచ్చింది. కాబట్టే, జనం తెలంగాణ భవన్‌కు క్యూ కడుతున్నరు. రేవంత్ రెడ్డి 'జై తెలంగాణ' అనకపోవడానికి తాత్విక భూమిక ఉన్నది. 'తెలంగాణ' అంటే 'కేసీఆర్' గుర్తొస్తరు.



అంత అవిభాజ్యం ఆ రెండు పదాలు. కేసీఆర్ ఆనవాలు లేకుండా చేయాలన్న సంకల్పంతో ఉన్న రేవంత్ రెడ్డి తెలంగాణను కనుమరుగు చేస్తే కేసీఆర్ కనుమరుగు అవుతరు అనుకుంటున్నరు. కాబట్టే, సమైక్య పాలన మంచిగుంది అన్నరుబీ తెలంగాణ లోగో, తెలంగాణ తల్లి రూపం మార్చేసిన్రుబీ అందెశ్రీ గేయాన్ని ఆలపించ వీలులేనంతగా సినీ సంగీత మసిలో ముంచి తేల్చిన్రుబీ అడవితల్లి గురించి పాటలల్లిన గద్దర్ పేరిట అవార్డును గంధపు చెక్కలు స్మగ్లింగ్ చేసే పాత్రకు ఇచ్చిన్రుబీ 'ఒకే అంటే ఓయోకు రమ్మన్నాదే' పాటకు గద్దర్ పురస్కారం ఇచ్చిన్రు. ఇట్లా, ఒక్కొక్కరిని వెతికి వెతికి, వేటాడి వేటాడి ఆనవాలు తుడిచేస్తున్నరు.

తెలంగాణను బొంద పెట్టాలని ఎంతెంత ప్రయత్నాలు చేస్తున్నరో అంతకు రెట్టింపు ఎగిసి పడుతున్నది ప్రజా చైతన్యం. ఆ మేరకు బీఆర్ఎస్ ప్రభ పెరుగుతున్నది. ఇది అవశ్యం! ఎందుకంటే, తెలంగాణ అంటే బీఆర్ఎస్ పార్టీయే. మరో మాట లేదు. ఇదంతా తెలుసు రాధాకృష్ణకు. రెండేండ్ల రేవంత్ పాలన పెట్టిన గోస ఫలితంగా 'తెలంగాణ బీఆర్ఎస్ జాగీరు'గా మరల మారుతున్నది. బీఆర్ఎస్ పార్టీ బాధ్యతగల్ల 'జాగీర్దారు'గా తన ప్రజలకు రక్షగా నిలబడింది. ఆ కడుపు మంటే మొన్నటి చెత్త పలుకు! అధికారంలోకి వచ్చినకాడి నుంచి కాడి కిందపడేసి, పాలన అటకెక్కించి, కేసీఆర్ కుటుంబాన్ని, బీఆర్ఎస్ పార్టీని నిందలపాలు చేయడమే పనిగా పెట్టుకున్నరు దుష్ట చతుష్టయం. 'వారికి సమయం ఇద్దాం' అంటూ బీఆర్ఎస్ వంద రోజులు ఆగింది గానీ, వారు మాత్రం తెల్లారి నుంచే చీకటి పనులు మొదలు పెట్టిన్రు. కాళేశ్వరంపై ఎంత నిందలు వేసినా, అది అద్భుతం అన్నది సుప్రీం కోర్టు. ఫోన్ ట్యాపింగ్ ఆరోపణల్లో వాస్తవం లేదు అన్నది 'హిందూ' పత్రిక. అయినా ఆగని విషమూక ఒక మహిళా జర్నలిస్టు బలవన్మరణాన్ని కూడా బురద జల్లుడుకు వాడుకున్నది. నికార్సయిన తెలంగాణ స్వరస్వేచ్ఛను మరణానంతరం వ్యక్తిత్వ హననం చేసిన్రు. సోషల్ మీడియా, యాంటీ సోషల్ మీడియా అన్నీ కలిసి ఈ దారుణాలు సాగించిన్రు. 'పొరపాటున పెట్టిన థంబ్ నెయిల్'గా వర్ణించిన ఆర్కే ఎంతటి కుసంస్కారి అన్నది తేటతెల్లమైంది. ప్రశ్నించే గాంభీర్య పోజు పెట్టిన పిరికి మేకపోతు జడిసింది. తన కార్యాలయాల ముందు బందోబస్తు పెట్టుకుంది. తెలంగాణ శత్రువులు అంతా ఒకటయిన్రు. మహాన్యూస్‌కు, ఆంధ్రజ్యోతికి క్యూ కట్టిన్రు. కేంద్రమంత్రి బండి సంజయ్ అన్ని విలువలు ఒదిలేసిన్రు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి సొంత మట్టి బిడ్డలపై దాడులు చేస్తా అంటున్నడు. మీడియాకు గాని, రాజకీయ నాయకులకు గాని ఇంతటి బలుపు కలుగడానికి కారణం ఏమిటి? నియంత్రించే వ్యవస్థలు నిదురపోతున్నయా? ఎవరి శృంఖలాలను ఛేదించుకుని స్వతంత్ర్యం పొందినమో, వారికే ఈ గడ్డను తిరిగి అప్పజెప్పడాన్ని ఎట్టి పరిస్థితిలోనూ అనుమతించబోము. అందుకు ప్రయత్నాలు చేసే ఎవరినైనా ఉపేక్షించబోము. ఆంధ్రా మూక చేస్తున్న దాడి కేసీఆర్‌పైనే అన్నట్టు చూడకండి. అది తెలంగాణపై దాడి. మన అస్తిత్వంపై యుద్ధం. మన సర్వ నాశనమే వారి పంతం. అందరూ ఒక్కటిగా నిలబడి తాకట్టులోని తెలంగాణను విముక్తం చేయాలి. 'తెలంగాణ బీఆర్ఎస్ జాగీరా అన్నోడు రేపు హైదరాబాద్ తెలంగాణ జాగీరా అంటడు' అన్న నెటిజన్ శ్రీశైలం యాదవ్ ఆందోళన మనందరికీ వార్నింగ్ బెల్! చివరగా రాధాకృష్ణకు, ఇంకా అతనిలాంటి నీచులకు ఒక హెచ్చరిక! మొన్న బనకచర్ల గాని, ఇప్పుడు మత్స్య బోర్డు తరలింపు గాని బీఆర్ఎస్ ఉన్నంతవరకు సాగవు. నీళ్లు బాబుకు, నిధులు రాహుల్‌కు, నియామకాలు ఆంధ్రా లాబీకి నడువవు. తెలంగాణ 'జాగీర్'దార్ పార్టీ కాపాడుకుంటది తెలంగాణను. ఇక్కడి బిడ్డల పట్ల గుండె నిండా తడి ఉన్నది మాకు. దొంగల నుంచి, దోపిడీదారు ల నుంచి రక్ష మేమే. తెలంగాణ మా జాగీర్! మీ భయం కూడా అదే!! అంటరు బ్రెజిల్ రచయిత పాలో కోయిలో. అందర్నీ ప్రేమిస్తది తెలంగాణ. అట్లని అస్తిత్వంపై దాడి జరిగితే ఊకోదు. కత్తి ఎత్తుతది. తెలుసుకొని మసులుకొండి! పదకొండు అక్షౌహిణుల సైన్యం ఉన్నా, తాము గెలవలేమని ఎరుక ధృతరాష్ట్రునికి. అవతల ఏడు అక్షౌహిణులే ఉన్నా, కృష్ణుడు ఉన్నడు, ధర్మం ఉన్నదనీ ఎరుకే. అధర్మానికి భయమెక్కువ. వణుకూ ఎక్కువ. మిడతల దండు లాంటి ఆంధ్రా లాబీ అండదండగా ఉన్నా ఆర్కేకు వణుకు మొదలైంది. దీనికి ఒక లాజికల్ ఎండ్ చూపించాల్సింది మనమే! జై తెలంగాణ!!

# పుచ్చగింజలలోని పప్పును రోజూ తినండి.. ఎన్నో అద్భుతమైన లాభాలు కలుగుతాయి..!



పుచ్చకాయలను తిన్న వెంటనే ఎవరైనా ఏం చేస్తారు..? ఆ కాయల్లో ఉండే విత్తనాలను పడేస్తారు. అయితే పుచ్చకాయల్లో ఉండే విత్తనాలు కూడా మనకు ఎంతగానో ఉపయోగపడతాయి. పుచ్చకాయ విత్తనాల్లో పప్పు ఉంటుంది. ఈ పప్పును తింటే అనేక లాభాలు కలుగుతాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. పుచ్చ గింజల పప్పులో మన శరీరానికి కావల్సిన అనేక ముఖ్యమైన పోషకాలు ఉంటాయి. ఈ పప్పును తినడం వల్ల పలు వ్యాధులను నయం చేసుకోవచ్చు. పుచ్చ గింజల పప్పును ఒక గుప్పెడు మోతాదులో తింటే సుమారుగా 150 క్యాలరీల మేర శక్తి లభిస్తుంది. ఆరోగ్యకరమైన కొవ్వులు 14 గ్రాములు, పిండి పదార్థాలు 5 గ్రాములు, ఫైబర్ 3 గ్రాములు, బి విటమిన్లు నియాసిన్, ఫోలేట్, థయామిన్, బి6, విటమిన్ ఇ, మెగ్నిషియం, ఐరన్, జింక్, ఫాస్ఫరస్, మాంగనీస్, కాపర్, పొటాషియం అధికంగా లభిస్తాయి.

**పోటీన్లు అధికం..**

పుచ్చ గింజల పప్పులో అనేక ప్రోటీన్లు ఉంటాయి. ఇవన్నీ వృక్ష సంబంధ ప్రోటీన్లు. కనుక నాన్ వెజ్ తినని వారు ప్రోటీన్లను ఈ పప్పు ద్వారా పొందవచ్చు. ఇవి కండరాల మరమ్మత్తులకు, నిర్మాణానికి సహాయం చేస్తాయి. కోల్పోయిన శక్తిని తిరిగి పొందేలా చేస్తాయి. కణజాల అభివృద్ధికి దోహదం చేస్తాయి. కండరాలు ఆరోగ్యంగా ఉంటాయి. పుచ్చ గింజల పప్పులో మోనో అన్‌శాచురేటెడ్, పాలీ అన్‌శాచురేటెడ్ కొవ్వులు అధికంగా ఉంటాయి. ఇవి ఆరోగ్యకరమైన కొవ్వులు. మన శరీరంలో ఉండే కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రిస్తాయి. దీంతో బీపీ తగ్గుతుంది. రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు. రోజూ పుచ్చ గింజల పప్పును తింటే హృదయ సంబంధ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. హైబీపీ ఉన్నవారికి ఈ పప్పు ఎంతగానో మేలు చేస్తుంది. బీపీ నియంత్రణలో ఉంటుంది.

**డయాబెటిస్ ఉంటే..**

పుచ్చ గింజల పప్పులో జింక్, ఐరన్, విటమిన్ ఇ అధికంగా ఉంటాయి. ఇవి రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తాయి. రోగ నిరోధక వ్యవస్థ కణాలు నిర్మాణం అయ్యేలా చేస్తాయి. దీంతో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. శరీరం ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాడుతుంది. రోగాలను తగ్గేలా చేస్తుంది. గాయాలు, పుండ్లు త్వరగా నయం అవుతాయి. సీజనల్ వ్యాధులైన దగ్గు, జలుబు, జ్వరం నుంచి త్వరగా కోలుకుంటారు. పుచ్చ గింజల పప్పులో ఉండే ప్రోటీన్లు, ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు షుగర్ ఉన్నవారికి ఎంతగానో మేలు చేస్తాయి. ఈ పప్పును తింటే షుగర్ లెవల్స్ పెరగవు. పైగా ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు షుగర్ లెవల్స్‌ను తగ్గిస్తాయి. కనుక డయాబెటిస్ ఉన్నవారు ఎలాంటి జంకు లేకుండా పుచ్చ గింజల పప్పును రోజూ గుప్పెడు మోతాదులో తినవచ్చు. దీంతో షుగర్ నియంత్రణలో ఉంటుంది.

**ఎముకల ఆరోగ్యానికి..**

పుచ్చ గింజల పప్పులో మెగ్నిషియం, ఫాస్ఫరస్, కాపర్ అధికంగా ఉంటాయి కనుక ఈ పప్పును తింటే ఎముకల సాంద్రత పెరుగుతుంది. ఎముకలు నిర్మాణమవుతాయి. విరిగిన ఎముకలు త్వరగా అతుక్కుంటాయి. ఎముకలు దృఢంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. వృద్ధాప్యంలో ఆర్థరైటిస్, ఆస్టియోపోరోసిస్ వంటి ఎముకల సంబంధ వ్యాధులు రాకుండా జాగ్రత్త పడవచ్చు. ఈ పప్పును తింటే అందులో ఉండే ఫైబర్ జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. మలబద్దకం తగ్గేలా చేస్తుంది. జీర్ణ వ్యవస్థలో ఉండే మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందేలా చేస్తుంది. దీంతో జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. పుచ్చ గింజల పప్పును రాత్రి పూట గుప్పెడు మోతాదులో నీటిలో నానబెట్టి మరుసటి రోజు ఉదయం బ్రేక్ ఫాస్ట్‌లో తినాలి. దీంతో శరీరానికి శక్తి లభిస్తుంది. ఉత్సాహంగా ఉంటారు. చురుగ్గా పనిచేస్తారు. రోజంతా శక్తి స్థాయిలు అలాగే ఉంటాయి. నీరసం, అలసట ఉండవు. ఇలా పుచ్చ గింజల పప్పు మనకు చేసే మేలు అంతా ఇంతా కాదు. కాబట్టి వీటిని రోజూ తినాలి.

# వర్షాకాలంలో రోజూ తేనెను తప్పనిసరిగా తీసుకోవాల్సిందే.. ఎందుకంటే..?

ప్రకృతి మనకు అందించిన అనేక సహజసిద్ధమైన ఆహారాల్లో తేనె కూడా ఒకటి. ఆయుర్వేదంలో తేనెకు ఎంతో ప్రాధాన్యతను కల్పించారు. అనేక రకాల వ్యాధులను నయం చేసేందుకు ఔషధంగా తేనెను ఉపయోగిస్తారు. ఇతర మూలికలతో దీన్ని కలిపి తీసుకుంటారు. తేనెలో అద్భుతమైన ఔషధ గుణాలు ఉంటాయి. అయితే వర్షాకాలంలో రోజూ తేనె తీసుకోవాలని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. తేనెలో ఉండే యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్, యాంటీ ఫంగల్, యాంటీ మైక్రోబియల్ గుణాలు ఈ సీజన్‌లో మనకు కలిగే వ్యాధులను తగ్గించడంలో సహాయం చేస్తాయని అంటున్నారు. తేనెను రోజూ ఉదయం పరగడుపున ఒక టీస్పూన్ మోతాదులో తీసుకోవచ్చు. లేదా ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో కలిపి తాగవచ్చు. రాత్రి పూట ఒక గ్లాస్ గోరు వెచ్చని పాలలో కలిపి కూడా తేనెను తీసుకోవచ్చు. దీంతో అనేక లాభాలు కలుగుతాయి.


**రోగ నిరోధక శక్తికి..**

తేనెలో యాంటీ ఆక్సిడెంట్లు, అనేక రకాల బి విటమిన్లు, విటమిన్ సి, క్యాల్షియం, కాపర్, ఐరన్, మెగ్నిషియం, మాంగనీస్, ఫాస్ఫరస్, పొటాషియం, జింక్ వంటి మినరల్స్ సమృద్ధిగా లభిస్తాయి. ఇవి రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తాయి. రోజూ ఉదయం పరగడుపునే తేనె తీసుకోవడం వల్ల శరీరం వ్యాధి నిరోధకశ శక్తిని పెంచుకుని రోగాలు, ఇన్ఫెక్షన్లపై పోరాటం చేస్తుంది. శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. తేనె దగ్గుకు సహజసిద్ధమైన ఔషధంగా పనిచేస్తుంది. ఈ సీజన్‌లో చాలా మంది దగ్గు సమస్యతో బాధపడుతుంటారు. అలాంటి వారు పూటకు ఒక టీస్పూన్ చొప్పున తేనెను తీసుకుంటుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది. అలాగే జలుబు, గొంతులో గరగర, మంట, గొంతు నొప్పి వంటి సమస్యల నుంచి సైతం ఉపశమనం లభిస్తుంది.

**జీర్ణ సమస్యలకు..**

వర్షాకాలంలో కలుషిత ఆహారం, నీరు వంటివి తీసుకోవడం వల్ల ఫుడ్ పాయిజనింగ్ అవుతుంది. విరేచనాలు తలెత్తుతాయి. అయితే తేనె వీటికి చక్కని పరిష్కారంగా పనిచేస్తుంది. తేనెను తీసుకుంటే జీర్ణ వ్యవస్థలో ఉండే క్రిములు నశిస్తాయి. దీంతో ఫుడ్ పాయిజనింగ్ నుంచి కోలుకుంటారు. జీర్ణ వ్యవస్థ సైతం ఆరోగ్యంగా ఉంటుంది. జీర్ణాశయంలో మంచి బ్యాక్టీరియా పెరుగుతుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. వర్షాకాలంలో వచ్చే జీర్ణ సమస్యల నుంచి సురక్షితంగా ఉండవచ్చు. తేనె మన శరీరానికి సహజసిద్ధంగా శక్తిని అందిస్తుంది. ఉదయం తేనెను తీసుకోవడం వల్ల శరీరం ఉత్సాహంగా మారుతుంది. చురుగ్గా ఉంటారు. యాక్టివ్‌గా పనిచేస్తారు. రోజంతా శక్తి స్థాయిలు అలాగే ఉంటాయి. నీరసం, అలసట తగ్గుతాయి. రోజంతా తిరిగే వారు లేదా శారీరక శ్రమ చేసేవారు ఉదయం తేనె తీసుకుంటే నీరసం, అలసట రాకుండా చూసుకోవచ్చు.


**శ్వాసకోశ సమస్యలకు..**




తేనెలో సహజసిద్ధమైన యాంటీ మైక్రోబియల్, యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. అందువల్ల శరీరంలో ఉండే బ్యాక్టీరియా, ఫంగస్ నశిస్తాయి. ఇన్‌ఫెక్షన్ల నుంచి రక్షణ లభిస్తుంది. గాయాలు, పుండ్లు త్వరగా మానిపోతాయి. చర్మ సమస్యలు, ఇన్‌ఫెక్షన్ల నుంచి బయట పడవచ్చు. వర్షాకాలం సీజన్‌లో చాలా మందికి చర్మ సమస్యలు వస్తుంటాయి. కానీ తేనె తీసుకుంటే చర్మానికి రక్షణ లభిస్తుంది. శ్వాసకోశ సమస్యలను తగ్గించడంలో తేనె అద్భుతంగా పనిచేస్తుంది. తేనెను తీసుకుంటే దగ్గు, జలుబు తగ్గిపోతాయి. గొంతు, ఊపిరితిత్తుల్లో ఉండే కఫం పోతుంది. శ్వాస నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. గాలి సరిగ్గా లభిస్తుంది. ఈ విధంగా ఈ సీజన్‌లో తేనెను తీసుకోవడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
శుక్రవారం 11 - 07 - 2025

# కరీంనగర్ టూ తిరుమల.? తక్కువ ఖర్చుతో నయా టూర్ ప్యాకేజ్ మీ కోసమే..







మీరు కరీంనగర్ నుంచి తిరుమల శ్రీవారి దర్శనం కోసం ప్లాన్ చేస్తున్నారా.? కానీ ఖర్చు విషయంలో వెనకాడుతున్నారా.? అయితే దిగులు పడాల్సిన అవసరం లేదు. మీ కోసం ఇండియన్ రైల్వే కాటరింగ్ అండ్ టూరిజం కార్పోరేషన్ (%×=జుజ%) బడ్జెట్ టూర్ ప్యాకేజ్ ప్రకటించింది. మరి ఆ ప్యాకేజీ వివరాలు ఏంటి.? ఈరోజు మనం తెలుసుకుందాం.. ఐఆర్సిటిసి ప్రకటించిన ప్యాకేజీ పేరు కరీంనగర్ నుండి తిరుపతి. దీని %ూఎ=005ూా%. ఈ టూర్ ప్యాకేజీలో తిరుపతి, శ్రీ కాళహస్తి కవర్ అవుతాయి. అయితే ఈ టూర్ ప్రతి గురువారం మాత్రమే అందుబాటులో ఉంటుంది. ఈ టూర్ రైలు ద్వారా కొనసాగుతుంది. ఈ యాత్ర మొత్తం 3 రాత్రులు, 4 రోజులు ఉంటుంది.


ఈ టూర్ ప్యాకేజీ తొలిరోజు సాయంత్రం 07:19 గంటలకు కరీంనగర్ రైల్వే స్టేషన్ నుంచి కరీంనగర్ తిరుపతి సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలులో కొనసాగుతుంది. 08:05 గంటలకు పెద్దపల్లి, 09:15 గంటలకు వరంగల్, 11:00 గంటలకు ఖమ్మంలో బోర్డింగ్ పాయింట్స్ ఉన్నాయి.

ఓవర్ నైట్ జర్నీ చేసిన తర్వాత రెండవ రోజు తిరుపతికి ఉదయం 07.50 గంటలకు చేరుకుంటారు. వెంటనే హెటల్‌ల్లో చెక్ ఇన్ అవుతారు. ఫ్రెష్ అయిన తర్వాత, తిరుచానూరు పద్మావతి, శ్రీ కాళహస్తి ఆలయాలు దర్శించుకొని హెటల్‌కు తిరిగి వస్తారు. రాత్రికి తిరుపతిలో బస చేస్తారు.

మూడవ రోజు తెల్లవారుజామున 02:30 గంటలకు హెటల్ నుంచి బయలుదేరి ఉచిత క్యూ దర్శనం కోసం తిరుమలలో దిగుతారు. మధ్యాహ్నం దర్శనం పూర్తయిన తర్వాత హెటల్‌లో చెక్ అవుట్ చేసి సాయంత్రం తిరుపతి రైల్వే స్టేషన్‌కు చేరుకొని కరీంనగర్ తిరుపతి సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలులో రాత్రి 08:15 గంటలకు రిటర్న్ జర్నీ ఉంటుంది. తర్వాతి రోజు ఉదయం 03:26 గంటలకు ఖమ్మం, 04:41 గంటలకు వరంగల్, 05:55 గంటలకు పెద్దపల్లి, 08:40 గంటలకు కరీంనగర్ చేరుకుంటారు. దీంతో టూర్ పూర్తి అవుతుంది.

ఈ టూర్ ప్యాకేజి స్లీపర్, థర్డ్ ఏసి అందుబాటులో ఉంటాయి. ధరల విషయానికి వస్తే స్టాండర్డ్ (స్లీపర్) సింగిల్ షేరింగ్ కోసం రూ. 12120, ట్విన్ షేరింగ్ అయితే రూ. 9030, ట్రిపుల్ షేరింగ్ రూ. 7250, 5-11 సంవత్సరాలు పిల్లలకు విత్ బెడ్ రూ. 4790, విత్ అవుట్ బెడ్ రూ. 3730గా ఉంది. అలాగే కంఫర్ట్ (థర్డ్ ఏసి)గాను సింగిల్ షేరింగ్ కోసం రూ. 14030, ట్విన్ షేరింగ్ అయితే రూ. 10940, ట్రిపుల్ షేరింగ్ రూ. 9160, 5-11 సంవత్సరాలు పిల్లలకు విత్ బెడ్ రూ. 6700, విత్ అవుట్ బెడ్ రూ. 5640గా నిర్ణయించారు.

# పాము కాటు వేస్తే పొరపాటున కూడా ఇలా చేయవద్దు.. ప్రాణాలు పోవచ్చు సుమా..




వర్షాకాలంలో పాములు తమ పుట్టల నుంచి బయటకు వచ్చి.. ఆశ్రయం కోసం పిలవని అతిధులుగా ఇంటిలోకి కూడా చేరుకుంటాయి. ముఖ్యంగా గ్రామీణప్రాంతం వారు ఈ సీజన్ లో పాములతో సహవాసం చేయాల్సిందే. ఒకొక్కసారి పాములు కాటు వేస్తాయి. అయితే ఇలా విషపూరితమైన పాము కాటు వేసిన తర్వాత ప్రతి నిమిషం విలువైనదని గుర్తుంచుకోవాలి. వెంటనే ప్రాథమిక చికిత్స అందించడం వలన ప్రాణాలను కాపాడవచ్చు. వంటింటి చిట్కాలను పాటిస్తూ ఆస్పత్రికి తీసుకెళ్లడంలో ఆలస్యం చేయవద్దు లేదా సమయాన్ని వృథా చేయవద్దు. సరైన సమయంలో చికిత్స అందిస్తే ప్రాణాలు కాపాడవచ్చు. వర్షాకాలంలో ముఖ్యంగా పచ్చదనం ఎక్కువగా ఉండే గ్రామీణ, కొండ ప్రాంతాలలో పాము కాటు కేసులు పెరుగుతాయి. భారతదేశంలో పాము కాటు తీవ్రమైన ప్రజారోగ్య సమస్య. %ఔనూ% నివేదిక ప్రకారం ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం 4.5 నుంచి 5.4 మిలియన్ల మంది పాములు కాటుకు గురవుతున్నారు. వీటిలో 1.8 నుంచి 2.7 మిలియన్ల మంది మరణిస్తున్నారు. ఈ మరణాలు విషపూరితమైన పాముల కాటు ప్రభావం వల్ల సంభవిస్తున్నాయి. ప్రపంచంలోనే పాము కాటు వలన భారతదేశంలో అత్యధిక మరణాలు సంభవిస్తున్నాయి. భారతదేశంలో పాము కాటు కారణంగా ఏటా దాదాపు 1.2 మిలియన్ల మంది మరణిస్తున్నారు. అంటే ప్రతి సంవత్సరం దాదాపు 58,000 మరణాలు నమోదవుతున్నాయి. భారత్ సీరమ్స్ అండ్ వ్యాక్సిన్స్ లిమిటెడ్, మ్యాన్‌కైండ్ ఫార్మా లిమిటెడ్ ప్రకారం.. భారతదేశంలో 90 శాతం మందిని నాలుగు రకాల పాములే కాటు వేస్తున్నాయి. అంటే కట్లపాము, నాగుపాము, ఇండియన్ కోబ్రా, రస్సెల్స్ వైపర్ వంటి పాములు కాటు వేస్తున్నాయి. ఈ రోజు పాము కరిస్తే తక్షణం ఎలా చికిత్స అందించాలో తెలుసుకుందాం..

### పాము కాటు వేస్తే ఏమి చేయాలంటే

పాము విషం శరీరంలోని అనేక భాగాలను దెబ్బతీస్తుంది. ఇది రక్తస్రావం, పక్షవాతం, మూత్రపిండాల వైఫల్యం, గుండెపోటు, కండరాల విచ్ఛిన్నం, మరణానికి కూడా కారణమవుతుంది. అటువంటి పరిస్థితిలో పాము కరచిన వెంటనే బాధితుడిని సమీపంలోని ఆసుపత్రికి తీసుకెళ్లడం చాలా ముఖ్యం. వెంటనే యాంటీ-వెనమ్ ఇవ్వాలి. శరీరంలోని విషం ప్రభావాన్ని తగ్గించి ప్రాణాలను కాపాడుతుంది. ఈ చికిత్స సురక్షితమైనది. పాము కాటు వేసినప్పుడు వంటింటి చిట్కాలను అనుసరిస్తూ బాధితుడికి ఆస్పత్రికి తీసుకుని వెళ్ళడం ఆలస్యం చేస్తే.. అతని పరిస్థితి దిగజారి ప్రాణాలు పోయే అవకాశం కూడా ఉంది.

### పాము కాటుకు ప్రథమ చికిత్స

పాము కాటు వేసిన వెంటనే ఏమి చేయాలంటే.. ముందు భయపడవద్దు. ప్రశాంతంగా ఉండాలి. శరీర కదలికలను తగ్గించాలి. ఎందుకంటే శరీరం కదులుతూ ఉంటే విషం శారీరం అంతా వ్యాపిస్తుంది. బాధితుల శరీరం మీద ఉన్న నగలు లేదా బిగుతుగా ఉండే దుస్తులు ధరిస్తే.. వాటిని వెంటనే తీసివేయండి. పాము కాటు వేసిన భాగాన్ని కిందకు వేలదీయండి. రోగిని ఎడమ వైపుకు పడుకోబెట్టి.. కుడి కాలును వంచి.. తలను చేతితో ఆసరాగా ఉంచాలి. వెంటనే సమీపంలోని ఆసుపత్రికి వెళ్ళండి.

### పాము కాటు తర్వాత పొరపాటున కూడా ఈ పనులు చేయవద్దు




కాటు వేసినప్పుడు కల్గిన గాయాన్ని కడగకండి. కరిచిన భాగంపై గట్టిగా కట్టు కట్టకండి. మంచు లేదా చల్లని వస్తువులను పూయకండి. గాయాన్ని కోయకండి లేదా విషం నోటితో పీల్చకండి. మద్యం లేదా కెఫిన్ ఉన్న వస్తువులను తినకండి. సొంతంగా మందులు తీసుకోకండి. ఎక్కువగా నడవడం లేదా పరిగెత్తడం మానుకోండి. పామును చంపడానికి లేదా పట్టుకోవడానికి ప్రయత్నించకండి. వంటింటి చిట్కాలపై ఆధారపడకండి.

### ఏ విషయాలను గుర్తుంచుకోవాలంటే

గ్రామీణ ప్రాంతాల్లోనే ఎక్కువగా పాము కాటు కేసులు నమోదు అవుతాయి. దాదాపు 60-80% కేసులలో పాములు పాదాల మీద లేదా చీలమండలపై కాటు వేస్తాయి. పొలాల్లో పనిచేసేటప్పుడు ఎల్లప్పుడూ బూట్లు ధరించండి. ఇళ్లలో దీపాలు వెలిగించండి. పాములు రాకుండా పరిసరాలను శుభ్రంగా ఉంచండి. వర్షాకాలంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోండి.

## వీకెండ్ టూర్ ప్లాన్ చేస్తున్నారా..? హైదరాబాద్ నుండి వన్ డే ట్రిప్..

# ఈ టూర్‌తో బోలెడంతా ఆరోగ్యం మీ సొంతం..!


అనంతగిరి హిల్స్.. హైదరాబాద్‌కు అతి చేరువలో ఉన్న అత్యంత అందమైన కొండ ప్రాంతాల్లో ఇది ఒకటి. ఈ ప్రదేశం దట్టమైన అడవులు, జలపాతాలు, కాఫీ తోటలు, పచ్చని లోయలతో నిండి ఉంటుంది. నగర జీవన హడావిడి నుండి దూరంగా, ప్రకృతి సౌందర్యంలో మునిగిపోవాలనుకునే వారికి అనువైన గమ్యస్థానం. హైదరాబాద్‌కు చాలా దగ్గర ఉంటుంది. కాబట్టి..రోడ్డు మార్గంలో వెళితే సుమారు 2-2.5 గంటల ప్రయాణంలో ఇక్కడికి చేరుకోవచ్చు. ఒక్క రోజులో ఈ ట్రిప్ ఎంజాయ్ చేసి రావొచ్చు. వికారాబాద్ జిల్లాలోని ఈ అనంతగిరి కొండలు దట్టమైన అడవులు, కొండలతో నిండి ఉంటుంది. ఇక్కడ ట్రెక్కింగ్ చేయడానికి చాలా అనుకూలమైన ప్రదేశాలు ఉన్నాయి. అనంత పద్మనాభ స్వామి ఆలయం నుండి కొండ శిఖరం వరకు ట్రెక్కింగ్ చేయడం ప్రతి ఒక్కరికీ మర్చిపోలేని అనుభూతినిస్తుంది. . ఈ ట్రెక్కింగ్ సమయంలో.. మీరు పురాతన గుహలు, చిన్న చిన్న జలపాతాలు, సుందరమైన దృశ్యాలు కనువిందు చేస్తాయి. అందమైన అనంతగిరి కొండల్లో ఆధ్యాత్మికతకు నిలయమైన పద్మనాభ ఆలయం కూడా ఉంటుంది. ఎటుచూసిన పచ్చటి ఔషధ మొక్కలు మంచి సువాసనను వెదజల్లుతుంటాయి. అందుకే సీజన్ ఏదైనా సరే.. వేలాది మంది పర్యాటకులు అనంతగిరి అందాలను చూసేందుకు ఇక్కడకు వస్తుంటారు. మానసిక ఉల్లాసంతో పాటు ఆరోగ్యాన్ని కూడా ప్రసాదిస్తున్నాయి.

అనంతగిరి హిల్స్‌లో చిన్న చిన్న జలపాతాలు, వ్యూ పాయింట్లు కూడా ఉన్నాయి. ఇక్కడి వచ్చే పర్యాటకులకు ఫోటోలు తీసుకునేందుకు అద్భుతమైన ప్రదేశాలు. ఇక సూర్యాస్తమయ దృశ్యాలు ఇక్కడ నుండి చూడటానికి అద్భుతంగా ఉంటాయి. అనంతగిరి కొండలపై మానవాళికి ఉపయోగపడే ఎన్నో రకాల ఔషధ గుణాలు కలిగిన మొక్కలు సహజ సిద్ధంగా పెరుగుతున్నాయి. వీటి సంరక్షణకు ఫారెస్టు అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. అనంతగిరికి వచ్చే దారిలో 1200 ఎకరాల విస్తీర్ణంలో ఔషధ వనాన్ని నిర్మించారు. సుమారు 30 రకాల ఔషధ మొక్కలను అక్కడ ప్రత్యేకించి నాటారు. ఇకపోతే, అనంతగిరి హిల్స్‌కు హైదరాబాద్ నుండి 163 రోడ్డు మార్గం ద్వారా సులభంగా చేరుకోవచ్చు. రోడ్డు ఇరుపక్కలా పచ్చని పొలాలు, చిన్న గ్రామాలు, కొండల మధ్య గుండా వెళుతుంది. మీరు సొంత వాహనంలో లేదా టాక్సీ ద్వారా కూడా ఇక్కడికి ప్రయాణించవచ్చు. బస్సు సౌకర్యం కూడా అందుబాటులో ఉంది. కానీ సౌలభ్యం కోసం కారు లేదా బైక్ ఉత్తమం. అంతేకాదు.. వర్షాలు పడ్డాయి. పచ్చగా మారి మరింత అందంగా కనిపిస్తుంటుంది..అందుకే ఇప్పుడే అనంతగిరి హిల్స్ ట్రిప్‌కి ప్లాన్ చేసుకోండి.

## అబ్బ.. కారంగా ఉంటాయని దూరం పెట్టేరు.. ప్రయోజనాలు తెలిస్తే అస్సలు వదిలిపెట్టరు..



మనం తరచుగా చాలా వంటకాల్లో పచ్చి మిరపకాయలను కారపు రుచిని జోడించడానికి ఉపయోగిస్తాము.. కానీ కొంతమంది దానిని పచ్చిగా కూడా తీసుకుంటారు. కానీ కొంతమందికి మిరపకాయ రుచి చూడగానే నోరు మండడం ప్రారంభమవుతుంది. కానీ అలాంటి కారంగా ఉండే పదార్థం మన ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తుందని తెలిస్తే మీరు కూడా ఆశ్చర్యపోతారు.. మనం తరచుగా చాలా వంటకాల్లో పచ్చి మిరపకాయలను కారపు రుచిని జోడించడానికి ఉపయోగిస్తాము.. కానీ కొంతమంది దానిని పచ్చిగా కూడా తీసుకుంటారు. కానీ కొంతమందికి మిరపకాయ రుచి చూడగానే నోరు మండడం ప్రారంభమవుతుంది. కానీ అలాంటి కారంగా ఉండే పదార్థం మన ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తుందని తెలిస్తే మీరు కూడా ఆశ్చర్యపోతారు.. అవును పచ్చి మిరపకాయ మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. పచ్చి మిరపకాయల్లో విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఇవి బరువు తగ్గడానికి, జీర్ణక్రియను మెరుగుపరచడానికి, చర్మ ఆరోగ్యాన్ని కాపాడడానికి, రోగనిరోధక శక్తిని పెంచడానికి.. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడాని సహాయపడతాయని నిపుణులు చెబుతున్నారు. వాస్తవానికి పచ్చి మిరపకాయ పేరు వింటేనే.. చాలా మంది భయపడతారు.. దీని మంట నషాళానికి ఎక్కుతుంది. ఎందుకంటే కారంగా ఉండటం వల్ల దానికి చాలా మంది దూరంగా ఉంటారు. అయితే.. దాని పోషక విలువలు గురించి తెలిస్తే.. అస్సలు వదిలిపెట్టరని.. మీరు అనుకున్నదానికంటే ఎక్కువగా ఉంటాయని పేర్కొంటున్నారు ఆరోగ్య నిపుణులు.. పచ్చి మిరపకాయ తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏంటో తెలుసుకోండి..

### పచ్చి మిరపకాయలు తినడం వల్ల కలిగే ప్రయోజనాలు

చర్మం ఆరోగ్యం మెరుగుపడుతుంది అందం పెరుగుతుంది: పచ్చి మిరపకాయలు విటమిన్ సి గొప్ప వనరుగా పరిగణిస్తారు. దీనితో పాటు ఇందులో బీటా-కెరోటిన్ కూడా ఉంటుంది.. ఈ రెండు పోషకాలు మన చర్మానికి మేలు చేస్తాయి. ఇది చర్మం మెరుపు, బిగుతు, మెరుగైన ఆకృతిని నిర్వహించడంలో సహాయపడుతుంది. ఐరన్ సమృద్ధిగా ఉంటుంది: పచ్చి మిరపకాయలలో కూడా చాలా ఐరన్ ఉంటుంది. ఇది మన శరీరంలో రక్త ప్రసరణను పెంచడానికి చాలా ముఖ్యమైనది. దీని కారణంగా, మన శరీరానికి శక్తి లభిస్తుంది.. శరీరం చురుకుగా ఉంటుంది.. దీంతో మీరు ఎలాంటి అలసటను ఎదుర్కోవాల్సిన అవసరం ఉండదు.. ఇనుము మన చర్మానికి కూడా మేలు చేస్తుంది.. ఇంకా బ్రెయిన్ ను చురుకుగా ఉంచుతుంది.. శరీర ఉష్ణోగ్రత నియంత్రించబడుతుంది: పచ్చి మిరపకాయలలో క్యాప్సైసిన్ అనే సమ్మేళనం కనిపిస్తుంది. ఇది మెదడులోని హైపోథాలమస్ శీతలీకరణ కేంద్రాన్ని చురుగ్గా ఉంచడంలో సహాయపడుతుంది. ఇది శరీర ఉష్ణోగ్రతను నియంత్రణలో ఉంచుతుంది. భారతదేశం వంటి వేడి దేశాల ప్రజలకు పచ్చి మిరపకాయలను నమలడం ప్రయోజనకరంగా ఉంటుందంటున్నారు నిపుణులు.. రోగనిరోధక శక్తి పెరుగుతుంది: పచ్చి మిరపకాయల్లో విటమిన్ సి ఉండటం వల్ల, ఇది మన శరీర రోగనిరోధక శక్తిని పెంచుతుంది.. ఇంకా ఇన్ఫెక్షన్ల నుండి మనల్ని రక్షిస్తుంది. ఇన్ఫెక్షన్ కారణంగా జలుబు %-% దగ్గుతో బాధపడేవారికి, పచ్చి మిరపకాయలు దివ్యౌషధం కంటే తక్కువ కాదు.. ఎందుకంటే ఇది శ్లేష్మాన్ని పలుచన చేస్తుంది.

## డయాబెటిస్ రోగులకు అలర్ట్.. ఇలాంటి తప్పులు చేశారో షుగర్ అస్సలు కంట్రోల్ కాదు..




డయాబెటిస్ అనేది ఒక వ్యాధి.. దీనిని సకాలంలో నియంత్రించకపోతే శరీరంలోని అనేక భాగాలు నెమ్మదిగా దెబ్బతింటాయి. దీనికి కారణం కేవలం వ్యాధి మాత్రమే కాదు, మనం రోజూ చేసే కొన్ని చిన్న చిన్న తప్పులు.. వీటిని మనం తరచూ విస్మరించడం వల్ల మరింత ప్రమాదంలో పడతామని పేర్కొంటున్నారు వైద్య నిపుణులు.. ప్రస్తుత కాలంలో మధుమేహం కేసులు భారీగా పెరుగుతున్నాయి.. ఇలాంటి పరిస్థితుల్లో జీవనశైలి, మనం తీసుకునే ఆహారం పై దృష్టిసారించడం మంచిది.. దీంతో రక్తంలో చక్కెర శాతాన్ని అదుపులో ఉంచుకోవచ్చంటున్నారు వైద్యనిపుణులు.. అయితే.. డయాబెటిస్ రోగులకు అతిపెద్ద సవాలు రక్తంలో చక్కెరను అదుపులో ఉంచుకోవడం.. తరచుగా ప్రజలు మందులు తీసుకుంటారు.. వారి ఆహారంపై కూడా శ్రద్ధ చూపుతారు.. కానీ ఇప్పటికీ వారి చక్కెర స్థాయి కొన్నిసార్లు అమాంతం పెరుగుతుంది.. కొన్నిసార్లు అకస్మాత్తుగా తగ్గుతుంది. ఈ పరిస్థితి.. చికిత్స లేకపోవడం వల్ల మాత్రమే కాదు, జీవనశైలి, అలవాట్లలో కొన్ని చిన్న తప్పుల వల్ల వస్తుంది. రక్తంలో చక్కెర ఎందుకు అదుపులో ఉండదు.. ఇది ఆరోగ్యంపై ఎలాంటి ప్రభావం చూపుతుందో తెలుసుకుందాం.. రక్తంలో చక్కెర నియంత్రణలో లేకపోతే, ఔషధం మార్చడం ఒక్కటే పరిష్కారం కాదు. మీ జీవనశైలి, ఆహారం, ఒత్తిడి స్థాయి %-% కార్యాచరణపై శ్రద్ధ చూపడం ముఖ్యం. ఈ సాధారణ తప్పులను నివారించడం ద్వారా, మీరు చక్కెర స్థాయిని నియంత్రించడమే కాకుండా, మధుమేహం సమస్యల నుండి కూడా మిమ్మల్ని మీరు రక్షించుకోవచ్చు. మీరు రక్తంలో చక్కెరను నియంత్రించడానికి కూడా ప్రయత్నిస్తుంటే, ఈ సాధారణ తప్పులను నివారించడం చాలా ముఖ్యం..

### సక్రమంగా తినకపోవడం ఆహార ప్రణాళికను పాటించకపోవడం

మధుమేహంలో సమయానికి, సమతుల్య పద్ధతిలో తినడం చాలా ముఖ్యం. చాలా మంది మందులపై ఆధారపడతారు.. దీంతో ఏదైనా తినవచ్చని అనుకుంటారు.. కానీ ఇది అతిపెద్ద తప్పు. కొన్నిసార్లు ఎక్కువసేపు ఆకలితో ఉండటం లేదా ఒకేసారి ఎక్కువగా తినడం రెండూ రక్తంలో చక్కెరను పెంచుతాయి. తెల్ల రొట్టె, బియ్యం, స్వీట్లు, ప్యాక్ చేసిన ఆహారాన్ని నివారించండి.

### వ్యాయామం లేకపోవడం లేదా చాలా తక్కువ కదలికలు

రక్తంలో చక్కెర నియంత్రణలో శారీరక శ్రమ ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. మీరు రోజంతా కూర్చుని ఎటువంటి వ్యాయామం చేయకుండా ఉంటే, శరీరంలో ఇన్సులిన్ సున్నితత్వం తగ్గుతుంది. ప్రతిరోజూ 30 నిమిషాల నడక, యోగా లేదా తేలికపాటి వ్యాయామం కూడా చక్కెర స్థాయిలను మెరుగుపరచడంలో సహాయపడుతుంది.

### మందులు సకాలంలో తీసుకోకపోవడం లేదా వాటిని మీరే మార్చుకోకపోవడం

చాలా మంది వైద్యుడిని సంప్రదించకుండానే ఔషధం తీసుకోవడం లేదా మోతాదు పెంచడం లేదా తగ్గించడం మర్చిపోతారు. ఇది అకస్మాత్తుగా చక్కెర స్థాయిని పెంచవచ్చు లేదా తగ్గించవచ్చు. కొన్నిసార్లు ఇంటి నివారణల కోసం ప్రజలు ఔషధం తీసుకోవడం మానేస్తారు.. ఇది ప్రమాదకరం కావచ్చు.

### నిద్ర లేకపోవడం ఎక్కువ ఒత్తిడికి గురికావడం

మానసిక ఒత్తిడి నిద్ర లేకపోవడం వల్ల మధుమేహం మరింత తీవ్రమవుతుంది. మీరు ఒత్తిడికి గురైనప్పుడు, శరీరంలో కార్టిసాల్ హార్మోన్ పెరుగుతుంది. ఇది రక్తంలో చక్కెరను పెంచుతుంది. ప్రతిరోజూ 7-8 గంటల నిద్ర, ధ్యానం వంటి పద్ధతులు ఒత్తిడిని తగ్గిస్తాయి.

### రక్తంలో చక్కెరను క్రమం తప్పకుండా పర్యవేక్షించకపోవడం

మీరు డయాబెటిక్ రోగి అయితే, వారానికి కనీసం 2-3 సార్లు మీ చక్కెర స్థాయిని తనిఖీ చేసుకోవడం ముఖ్యం. చాలా సార్లు ప్రజలు ఏవైనా లక్షణాలు కనిపించే వరకు వారి రక్తంలో చక్కెరను తనిఖీ చేసుకోరు. కానీ ఎటువంటి లక్షణాలు లేకుండా కూడా రక్తంలో చక్కెర ఎక్కువగా లేదా తక్కువగా ఉండవచ్చు.. కావున ఎప్పటికీ తనఖీలను మర్చిపోవద్దు..

### తగినంత నీరు తాగకపోవడం అధిక చక్కెర పానీయాలు తీసుకోవడం

తక్కువ నీరు త్రాగడం వల్ల శరీరం డీహైడ్రేట్ అవుతుంది. రక్తంలో గ్లూకోజ్ పరిమాణం పెరుగుతుంది. అలాగే, చాలా మంది పండ్ల రసాలు ఆరోగ్యకరమైనవని భావించి తాగుతారు.. అయితే వాటిలో అధిక మొత్తంలో సహజ చక్కెర ఉంటుంది.. ఇది చక్కెర స్థాయిని పెంచుతుంది.

### డాక్టర్ నుండి క్రమం తప్పకుండా ఫాలో-అప్ తీసుకోకపోవడం..

మీరు చాలా కాలంగా డయాబెటిక్ రోగి అయితే, మందులతోనే కాకుండా క్రమం తప్పకుండా తనిఖీ చేయడం ద్వారా కూడా నియంత్రణ సాధ్యమవుతుంది. లిపిడ్ ప్రొఫైల్ మూత్రపిండాల పనితీరు వంటి పరీక్షలు ఎప్పటికప్పుడు చేయించుకోవడం ముఖ్యం.. రక్తంలో చక్కెర శాతం పెరిగినా.. లేదా తగ్గినా.. వెంటనే వైద్యులను సంప్రదించి చికిత్స పొందండి..

# మళ్లీ పెరగనున్న రీఛార్జ్ ధరలు..ఈసారి ఎంతో తెలుసా..




మొబైల్ యూజర్లకు మరోసారి షాకింగ్ న్యూస్ రాబోతుంది. ఎందుకంటే ఈ ఏడాది చివరిలో రీఛార్జ్ ధరలు 10% నుంచి 12% వరకూ పెరిగే అవకాశముందని (తాజా నివేదికలు సూచిస్తున్నాయి. గత జూలై 2024లో టెలికాం కంపెనీలు ఇప్పటికే రీఛార్జ్ ప్లాన్ల ధరలను 11% నుంచి 23% వరకు పెంచాయిమొబైల్ యూజర్లకు మళ్లీ షాకింగ్ న్యూస్. ఈ ఏడాది చివరి నాటికి మొబైల్ రీఛార్జ్ ధరలు 10 నుంచి 12 శాతం పెరిగే అవకాశం ఉందని నివేదికలు చెబుతున్నాయి. గత జులై 2024లో ఇప్పటికే టెలికాం కంపెనీలు ధరలను 11 నుంచి 23 శాతం వరకు పెంచాయి. ఇప్పుడు మరోసారి రీఛార్జ్ ప్లాన్‌ల ధరలు పెంచే అవకాశం ఉందని తెలుస్తోంది. దీంతో రీఛార్జ్ ప్లాన్స్ మరింత ఖరీదైనవిగా మారనున్నాయి. అయితే, ఈసారి కంపెనీలు కొత్త విధానాన్ని అనుసరించనున్నట్లు సమాచారం. మధ్య స్థాయి, ఖరీదైన రీఛార్జ్ ప్లాన్‌లను ఎంచుకునే వినియోగదారులపై ఈ ధరల పెంపు ఎక్కువగా ఉంటుందని తెలిసింది.

**మళ్లీ పెంపు ఎందుకు**

భారతీ ఎయిర్‌టెల్, రిలయన్స్ జియో, వొడాఫోన్ ఐడియా వంటి ప్రముఖ టెలికాం సంస్థలు ఈ ధరల పెంపును అమలు చేయనున్నాయని ఓ నివేదిక తెలిపింది. గత ధరల పెంపు తర్వాత కేవలం 18 నెలల్లోనే మరోసారి ధరలు పెరగడం వినియోగదారులకు నిజంగా ఆందోళన కలిగించే విషయమని చెప్పవచ్చు. అయితే, ఈ ధరల పెంపునకు ప్రధాన కారణం మే నెలలో యాక్టివ్ సబ్‌స్క్రైబర్ల సంఖ్య గణనీయంగా పెరగడమని అంటున్నారు. దీంతో భారత టెలికాం రంగంలో మొత్తం యాక్టివ్ సబ్‌స్క్రైబర్ల సంఖ్య 108 కోట్లకు చేరింది. వీరి అవసరాలకు సంబంధించి సెకండరీ సిమ్‌లు మళ్లీ వినియోగంలోకి రావడం కూడా ఒక కారణమని చెబుతున్నారు.

**తక్కువ ధర ప్లాన్స్ మాత్రం..**

తక్కువ ప్లాన్‌ల ధరలను పెంచితే, వినియోగదారులు ఇతర టెలికాం కంపెనీలకు మారే అవకాశం ఉందని కంపెనీలు భావిస్తున్నాయి. అందుకే, తక్కువ ధరల ప్లాన్‌లను అలాగే ఉంచి, ఎక్కువ ధరల ప్లాన్‌ల ధరలను పెంచాలని చూస్తున్నాయి. ఈ ధరల పెంపు విధానంలో కంపెనీలు డేటా వినియోగం, డేటా స్పీడ్, ఎక్కువ డేటా వినియోగం ఆధారంగా వినియోగదారులను విభజించే అవకాశం ఉందని సమాచారం.

**లాభాలను పెంచుకోవడానికి..**

ఈ విధానం ద్వారా కంపెనీలు తమ వినియోగదారులను ఇతర నెట్‌వర్క్‌లకు కోల్పోకుండా, ఆదాయాన్ని పెంచుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నాయి. మొత్తంగా ఈ ధరల పెంపు మాత్రం వినియోగదారులకు అదనపు భారం కావొచ్చు. అయినప్పటికీ టెలికాం కంపెనీలు తమ వ్యాపార లాభాలను పెంచుకోవడానికి ఈ నిర్ణయం తీసుకుంటున్నాయి. ఈ మార్పులు ఎలా అమలవుతాయి. వినియోగదారులు దీనిని ఎలా స్వీకరిస్తారనేది చూడాలి మరి

# ఈ బ్యాంకుల్లో ఎల్ఐసీ పాలసీలు




ప్రభుత్వ రంగ జీవిత బీమా దిగ్గజం లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసీ)తో వ్యూహాత్మక భాగస్వామ్య ఒప్పందం కుదుర్చుకున్నట్లు ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ (ఏయూ ఎస్ఎఫ్‌బీ) తెలిపింది. దీని ప్రకారం ఎల్ఐసీ టర్మ్ పాలసీలు, ఎండోమెంట్ ప్లాన్లు, హోల్ లైఫ్ పాలసీలు మొదలైన వాటిని తమ శాఖల్లో విక్రయించనున్నట్లు పేర్కొంది.21 రాష్ట్రాలు, 4 కేంద్ర పాలిత ప్రాంతాల్లో తమకు 2,456 పైగా బ్యాంకింగ్ టచ్‌పాయింట్లు ఉన్నట్లు బ్యాంక్ ఈడీ ఉత్తమ్ టిబ్రెవాల్ తెలిపారు. ఈ ఒప్పందంతో ఓవైపు బ్యాంకింగ్, బీమా, దీర్ఘకాలిక ఆర్థిక ప్లానింగ్ సొల్యూషన్స్ అన్నింటినీ ఒకే దగ్గర అందించే సంస్థగా తమ బ్యాంక్ స్థానం పటిష్టమవుతుందని మరోవైపు గ్రామీణ, సెమీ%-%అర్బన్ ప్రాంతాల్లో ఎల్ఐసీ పాలసీల విస్తృతి మరింతగా పెరుగుతుందని వివరించారు. బ్యాంకింగ్, భద్రత, దీర్ఘకాలిక ఆర్థిక ప్రణాళికను ఒకే ప్లాట్ఫామ్ కింద సమీకృతం చేస్తూ, పూర్తి-స్పెక్ట్రమ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రొవైడర్‌గా మారడానికి ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ సాగిస్తున్న ప్రయాణంలో ఈ సహకారం ఒక మైలురాయిని సూచిస్తుంది. ఎల్ఐసీకి కూడా ఈ భాగస్వామ్యం విశ్వసనీయమైన, కస్టమర్-సెంట్రిక్ బ్యాంకింగ్ భాగస్వామి ద్వారా విస్తృత పరిధిని అందిస్తుంది.సంజయ్ అగర్వాల్ 1996లో స్థాపించిన ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ భారతదేశంలో అతిపెద్ద స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్‌గా, షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంకుగా పనిచేస్తుంది. 2025 మార్చి 31 నాటికి బ్యాంక్ 1.13 కోట్లకు పైగా కస్టమర్లకు సేవలు అందించింది. బ్యాలెన్స్ షీట్ పరిమాణం రూ .1.57 లక్షల కోట్లు. 'ఎఎ /స్టేబుల్' క్రెడిట్ రేటింగ్ ఈ బ్యాంకుకు ఉంది.

# అత్యంత కుబేరులున్న నగరాల జాబితా విడుదల




ఫోర్బ్స్ విడుదల చేసిన 2025 ప్రపంచ బిలియనీర్ల జాబితా ప్రకారం అత్యధిక ధనవంతులు ఉన్న నగరాల జాబితాలో న్యూయార్క్ అగ్రస్థానంలో నిలిచింది. ఈ నగరంలో 759 బిలియన్ డాలర్ల సంపదతో 123 మంది బిలియనీర్లు టాప్‌లో ఉన్నారు. 2021లో బీజింగ్ ఆధిక్యం సాధించడం మినహా గత 12 ఏళ్లుగా న్యూయార్క్ మొదటి స్థానంలో ఉంటోంది. ఈ శత కోటీశ్వరుల్లో ఎక్కువ మంది ఫైనాన్స్, రియల్ ఎస్టేట్, రిటైల్ రంగాల్లో సేవలందిస్తున్నారు.నివేదికలోని వివరాల ప్రకారం.. ప్రపంచవ్యాప్తంగా 3,028 మంది బిలియనీర్లలో నాలుగో వంతు మంది ఆరు దేశాల్లోని కేవలం 10 నగరాల్లోనే నివసిస్తున్నారు. మెరుగైన బిజినెస్ ఎకోసిస్టమ్, పెట్టుబడిదారుల స్నేహపూర్వక విధానాలు, అభివృద్ధి చెందుతున్న పరిశ్రమల కారణంగా ఈ నగరాలు సంపదను ఆకర్షిస్తూనే ఉన్నాయి.

**భారత్‌లో ముంబయి..**

మొత్తం మీద అత్యధిక మంది బిలియనీర్లు ఉన్న టాప్ దేశాల్లో భారత్ లేనప్పటికీ, ముంబయి ఈ కేటగిరీలో దేశంలో అగ్రస్థానంలో కొనసాగుతోంది. 349 బిలియన్ డాలర్ల సంపద కలిగిన 67 మంది బిలియనీర్లతో ఈ నగరం ప్రపంచవ్యాప్తంగా ఆరో స్థానంలో ఉంది. ఢిల్లీ, బెంగళూరు వంటి ఇతర ప్రధాన మెట్రో నగరాల కంటే అత్యంత సంపన్నులు కలిగిన భారతీయ నగరంగా నిలిచింది. అయితే ఈ ఏడాది ముంబయి స్థానం నాలుగు నుంచి ఆరో స్థానానికి పడిపోయింది. ఇద్దరు బిలియనీర్లు ఇందులో నుంచి నిష్క్రమించడమే ఇందుకు కారణం.రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ 92.5 బిలియన్ డాలర్ల సంపదతో ముంబయి, ఆసియాలోనే అత్యంత సంపన్నుడిగా కొనసాగుతున్నారు. 2025లో ముంబైలో కొత్తగా ఆరుగురు బిలియనీర్లు చేరారు. వీరిలో నలుగురు దోషి కుటుంబానికి చెందినవారున్నారు. వీరేన్, కిరీట్, పంకజ్, హితేష్ దోషి వారి కంపెనీ 'వారీ ఇండస్ట్రీస్' గత ఏడాది అక్టోబర్‌లో స్టాక్ మార్కెట్‌లో లిస్ట్ అయింది. దాంతో సంపద అమాంతం పెరిగిపోయింది.

# గ్యాస్ సిలిండర్ ధర తగ్గింపు



దేశవ్యాప్తంగా వాణిజ్య ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ ధరలు తగ్గాయి. చమురు మార్కెటింగ్ కంపెనీలు 19 కిలోల వాణిజ్య ఎల్పీజీ కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధరను రూ .58.50 తగ్గించాయి. దీంతో ఢిల్లీలో సిలిండర్ ధర రూ.1,665కు దిగొచ్చింది.అంతకుముందు జూన్‌లోనూ చమురు సంస్థలు వాణిజ్య సిలిండర్లపై రూ .24 తగ్గింపును ప్రకటించాయి. దాంతో 19 కిలోల వాణిజ్య ఎల్పీజీ కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధర రూ .1,723.50 గా ఉండేది. ఏప్రిల్లో దీని ధర రూ.1,762గా ఉంది. ఫిబ్రవరిలో స్వల్పంగా రూ.7 తగ్గగా, మార్చిలో రూ.6 పెరిగింది.19 కిలోల కమర్షియల్ ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ల ధర రూ.58.50 తగ్గించడం చిన్న వ్యాపారులకు ఎంతో ఉపశమనం కలిగిస్తుంది. హోటళు ్లు, రెస్టారెంట్లు, ఇతర వాణిజ్య వినియోగదారులు తమ రోజువారీ కార్యకలాపాలకు ఈ గ్యాస్ సిలిండర్లపై ఎక్కువగా ఆధారపడతారు.అయితే, గృహావసరాలకు వినియోగించే గ్యాస్ సిలిండర్ ధరలో ఎలాంటి మార్పు లేదు. సమీక్షకు పిలుపునిచ్చినప్పటికీ 14.2 కిలోల డొమెస్టిక్ ఎల్పీజీ సిలిండర్ ధర స్థిరంగా ఉంది. 14.2 కిలోల డొమెస్టిక్ సిలిండర్ల ధరల్లో ఎలాంటి మార్పు లేదని కంపెనీలు ధృవీకరించాయిద

# అమెజాన్‌లో అసలేం జరుగుతుందో చూస్తారా?





ఆన్‌లైన్‌లో కొనుగోలు చేసిన ఏ ఉత్పత్తయినా, విక్రేత దగ్గర్నుంచి మన ఇంటి వరకు చేరడం వెనుక బోలెడంత తతంగం ఉంటుంది. ఆ ప్రక్రియ గురించి తెలుసుకోవాలనే ఆసక్తి చాలా మందికి ఉంటుంది. అలాంటి వారి కోసం ఈ%-కామర్స్ దిగ్గజం అమెజాన్, భారత్‌లోని తమ ఫుల్‌ఫిల్‌మెంట్ సెంటర్లను (ఎఫ్‌సీ) సందర్శించే అవకాశాన్ని కల్పించనుంది.ఈ ఏడాది నాలుగో త్రైమాసికం (క్యూ4) నుంచి ఢిల్లీ%-%ఎన్‌సీఆర్, బెంగళూరులోని తమ ఎఫ్‌సీల్లో ఉచిత టూర్లను ఏర్పాటు చేయనున్నట్లు కంపెనీ తెలిపింది. నిత్యం లక్షల సంఖ్యలో ఉత్పత్తులను నిల్వ చేయడం, కస్టమర్ల ఆర్డర్ల ప్రాసెసింగ్, రవాణా మొదలైన ప్రక్రియలను ఈ సందర్భంగా ప్రత్యక్షంగా తెలుసుకోవచ్చు. ఈ గైడెడ్ టూర్లు వారానికి మూడు సార్లు చొప్పున, ఒక్కోటి 45%-%60 నిమిషాల పాటు ఉంటాయి. ఒక్కో టూర్‌లో 20 మంది పాల్గొనవచ్చు.టోక్యోలో జరిగిన 'డెలివరింగ్ ది ఫ్యూచర్' కార్యక్రమంలో అమెజాన్ ఈ విషయాలు తెలిపింది. ఈ టూర్లపై ఆసక్తి గల వారు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునేందుకు త్వరలో వీలు కల్పించనున్నట్లు సంస్థ వైస్ ప్రెసిడెంట్ (ఇండియా%-%ఆస్ట్రేలియా ఆపరేషన్స్) అభినవ్ సింగ్ చెప్పారు. దేశీయంగా అమెజాన్‌కు బెంగళూరులో 20 లక్షల ఘనపుటడుగుల స్టోరేజ్ స్పేస్‌తో అతి పెద్ద ఎఫ్‌సీ ఉంది.ఇక ఉత్తరాదిలోనే అతి పెద్ద ఫుల్‌ఫిల్‌మెంట్ సెంటర్, ఢిల్లీ ఎన్‌సీఆర్‌లో ఉంది. ఇది 4,50,000 చ.అ.ల్లో, సుమారు ఎనిమిది ఫుట్‌బాల్ మైదానాలంత పెద్దగా ఉంటుంది. 2014 నుంచి అంతర్జాతీయంగా అమెరికా, కెనడా, తదితర దేశాల్లోని 35 లొకేషన్లలో ఇరవై లక్షల మంది పైగా సందర్శకులు అమెజాన్ ఎఫ్‌సీలను సందర్శించారు

# అందులో అమ్మారు.. ఇందులో కొన్నారు!

ఫిన్‌టెక్‌లో వాటా విక్రయం

డీల్ విలువ రూ. 920 కోట్లు



ఓపెన్ మార్కెట్ లావాదేవీల ద్వారా పీబీ ఫిన్‌టెక్‌లో కంపెనీ సహవ్యవస్థాపకులు యాషిష్ దహియా, అలోక్ బన్సల్ 1.09 శాతం వాటాను షేరుకి రూ. 1,821.5 సగటు ధరలో విక్రయించారు. ఇన్సూర్‌టెక్.. పాలసీబజార్, ఫిన్‌టెక్ ప్లాట్‌ఫామ్ పైసాబజార్ మాతృ సంస్థలో 50.5 లక్షల షేర్లను అమ్మివేయడం ద్వారా రూ. 920 కోట్లు సమకూర్చుకున్నారు. ఎన్ఎస్ఈ బల్క్‌డీల్ వివరా ల ప్రకారం సీఈవో దహియా 0.74 శాతం వాటాకు సమానమైన 34 లక్షల షేర్లు. వైస్‌చైర్మన్ బన్సల్ 0.36 శాతం వాటాకు సమానమైన 16.5 లక్షల షేర్లు విక్రయించారు. తాజా లావాదేవీల తదుపరి పీబీ ఫిన్‌టెక్‌లో దహియా వాటా 4.31 శాతం నుంచి 3.57 శాతానికి, బన్సల్ వాటా 1.4 శాతం నుంచి 1.04 శాతానికి క్షీణించింది. కాగా.. ఈ వాటాలను దేశీ ఎంఎఫ్, బీమా రంగ సంస్థలతోపాటు విదేశీ ఇన్వెస్టర్లు సొంతం చేసుకున్నాయి. ఈ జాబితాలో టాటా ఎంఎఫ్, ఎడిల్‌వీజ్ లైఫ్, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, ఐసీఐసీఐ ప్రు లైఫ్‌సహా సిటీగ్రూప్ గ్లోబల్, గోల్డ్‌మన్ శాక్స్, మోర్గాన్ స్టాన్లీ ఏషియా సింగపూర్, సొసైటీ జనరాలి తదితరాలు చేరాయి

# కోల్గేట్ ఇండియా నుంచి కొత్త బ్రాండ్లు

అంతర్జాతీయ పోర్ట్‌ఫోలియో నుంచి విడుదల

వృద్ధికి బలమైన అవకాశాలున్నాయి

సంస్థ ఎండీ, సీఈవో ప్రభా నరసింహన్




కోల్గేట్ (పామోలివ్) ఇండియా భారత మార్కెట్లో తన పోర్ట్‌ఫోలియో, వ్యాపార విస్తరణపై బలమైన అంచనాలతో ఉంది. సంస్థ అంతర్జాతీయ పోర్ట్‌ఫోలియో నుంచి మరిన్ని బ్రాండ్లను భారత్‌లో విడుదల చేయాలనుకుంటున్నట్టు సంస్థ ఎండీ, సీఈవో ప్రభా నరసింహన్ ప్రకటించారు. కోల్గేట్, పామోలివ్ బ్రాండ్లపై ఈ సంస్థ నోటి సంరక్షణ, వ్యక్తిగత సంరక్షణ ఉత్పత్తులను విక్రయిస్తుండడం తెలిసిందే. మరిన్ని బ్రాండ్లను తీసుకురావడంపై మాతృ సంస్థతో చర్చిస్తున్నట్టు నరసింహన్ తెలిపారు. ప్రస్తుత బ్రాండ్లతోపాటు కొత్త బ్రాండ్ల పట్ల ఎంతో ఉత్సాహంగా ఉన్నట్టు చెప్పారు. పామోలివ్ బ్రాండ్‌పై ప్రీమియం బాడీ వాష్, హ్యాండ్ వాష్ విక్రయిస్తుండగా, ఏటా ఈ విభాగం 20%-%30 శాతం కాంపౌండెడ్ వృద్ధి నమోదు చేయగలదన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. ఈ మేరకు సంస్థ భవిష్యత్ ప్రణాళికల గురించి ఓ మీడియా సంస్థకు వెల్లడించారు.పామోలివ్ బ్రాండ్‌పై మరిన్ని విభాగాల్లో ఉత్పత్తులను ఆవిష్కరించడం గురించి ప్రశ్నించగా.. అంతర్జాతీయంగా తమ పోర్ట్‌ఫోలియోలో ఎన్నో ఉత్పత్తులు ఉన్నాయని వివరిస్తూ.. మరిన్ని బ్రాండ్లను ప్రవేశపెట్టడంపైనే తాము దృష్టి సారించినట్టు ఆమె చెప్పారు. ఇక్కడి వినియోగదారుల అవసరాలకు సరిపోలే ఉత్పత్తులను తీసుకువస్తామని ప్రకటించారు. న్యూయార్క్ కేంద్రంగా పనిచేసే కోల్గేట్ పామోలివ్ 88 ఏళ్లుగా భారత్‌లో కార్యకలాపాలు నిర్వహిస్తుండడం గమనార్హం. అంతర్జాతీయ ఆదాయంలో 4%-%5 శాతం భారత్ నుంచే వస్తోంది.

**భారత మార్కెట్ ఎంతో కీలకం**

140 కోట్ల జనాభా కలిగిన భారత్ మార్కెట్.. కోల్గేట్ పోమోలివ్ అంతర్జాతీయ వృద్ధికి కీలకమని ప్రభా నరసింహన్ తెలిపారు. రానున్న రోజుల్లో భారత్ వాటా మరింత పెరుగుతుందన్న విశ్వాసం వ్యక్తం చేశారు. కోల్గేట్‌కు అంతర్జాతీయంగా టాప్%-%5 మార్కెట్లలో భారత్ ఒకటిగా ఉన్నట్టు చెప్పారు. వచ్చే కొన్నేళ్లలో భారత్‌లో మధ్యతరగతి ప్రజలు గణనీయంగా పెరగనుండడం తమకు అద్భుతమైన అవకాశాలను తెచ్చిపెడుతుందన్న సంస్థ అంతర్జాతీయ సీఈవో ఇటీవల చేసిన వ్యాఖ్యలను ఆమె ప్రస్తావించారు. వేగంగా వృద్ధి చెందుతున్న క్విక్ కామర్స్ చానళ్లపై మరిన్ని డిజిటల్ ఫస్ట్ బ్రాండ్లను ఆవిష్కరించనున్నట్టు ప్రభా నరసింహన్ తెలిపారు. కోల్గేట్ పర్పుల్, మ్యాక్స్ ఫ్రెష్ సెన్సోరీస్ శ్రేణి, మౌత్ వాష్‌లను కోల్గేట్ ఇటీవల విడుదల చేయడం గమనార్హం. మరిన్ని ఉత్పత్తులు విడుదల ప్రణాళికతో ఉన్నట్టు ఆమె చెప్పారు. అయితే సంప్రదాయ కిరాణా స్టోర్లు తమ వ్యాపార వృద్ధికి కీలకమని పేర్కొన్నారు. క్విక్‌కామర్స్ ఛానళ్లకు అనుకూలంగా ఆన్‌లైన్‌లో అధిక డిస్కౌంట్లు ఇస్తుండడంతో కోల్గేట్ పోమోలివ్ ఇండియా ఉత్పత్తులను మహారాష్ట్రలో బహిష్కరించాలంటూ అఖిల భారత ఎఫ్ఎంసీజీ ఉత్పత్తుల పంపిణీదారుల సంఘం ఇటీవలి ఇచ్చిన పిలుపుపై స్పందిస్తూ.. అన్ని ఛానళ్లూ వృద్ధి చెందేందుకు తగినన్ని అవకాశాలున్నట్టు అభిప్రాయపడ్డారు.

**వినియోగం పుంజుకుంటుంది..**


ఈ ఏడాది చివరికి పట్టణ వినియోగం పుంజుకుంటుందన్న విశ్వాసాన్ని ప్రభా నరసింహన్ వ్యక్తం చేశారు. గ్రామీణ వినియోగ మార్కెట్ బలంగా ఉందంటూ, అదే వృద్ధి ఇకముందూ కొనసాగుతుందన్నారు. "కోల్గేట్ ఉత్పత్తులకు పట్టణ మార్కెట్ ఎంతో కీలకంగా ఉంది. సానుకూల స్థూల ఆర్థిక పరిస్థితులకు తోడు, ఇటీవలి ప్రభుత్వం ప్రకటించిన చర్యలు పట్టణ వినియోగానికి మద్దతుగా నిలుస్తాయి. జనాభాతో పోల్చి చూస్తే గ్రామీణ మార్కెట్ పరిమాణం ఎంతో చిన్నగా ఉంది. తగిన నోటి సంరక్షణ ఉత్పత్తులతో మరిన్ని అవకాశాలను సొంతం చేసుకోగలం"అని వివరించారు. మాస్ మార్కెట్‌తోపాటు ప్రీమియం విభాగాలపై తమ దృష్టి కొనసాగుతుందని స్పష్టం చేశారు

# 8.49 లక్షల మందికి కొత్తగా ఈపీఎఫ్




ఉద్యోగుల భవిష్యనిధి సంస్థ పరిధిలోకి ఏప్రిల్ నెలలో 19.14 లక్షల మంది చేరారు. ఈ ఏడాది మార్చి నెలలో చేరికతో పోల్చితే 31 శాతం, 2024 ఏప్రిల్ నెల గణాంకాలతో పోల్చి చూస్తే 1 శాతం వృద్ధి నమోదైంది. ఈ వివరాలను కేంద్ర కార్మిక శాఖ విడుదల చేసింది.ఏప్రిల్‌లో కొత్త సభ్యుల చేరిక 8.49 లక్షలుగా ఉంది. మార్చి నెలలో కొత్త సభ్యుల చేరిక కంటే 12.49 శాతం ఎక్కువ. అంటే వీరు మొదటిసారి సంఘటిత రంగంలో ఉపాధి పొందినట్టు తెలుస్తోంది. ఇందులో మహిళా సభ్యులు 2.45 లక్షల మంది ఉన్నారు. మార్చి నెలతో పోల్చి చూస్తే 17.63 శాతం పెరిగారు. కొత్త సభ్యుల్లో 57 శాతం మేర అంటే, 4.89 లక్షల మంది వయసు 18%-%25 ఏళ్ల మధ్య ఉంది.మహిళా సభ్యుల నికర చేరిక మాత్రం మార్చి నెలతో పోల్చి చూస్తే 35 శాతం అధికంగా 3.95 లక్షలుగా ఉంది. ఏప్రిల్‌లో సుమారుగా 15.77 లక్షల మంది సభ్యులు ఒక సంస్థలో ఉద్యోగం మానేసి, మరో సంస్థలో చేరారు. మార్చి నెలతో పోల్చి చూస్తే 19 శాతం పెరిగింది. నికర చేరికలో అత్యధికంగా 21 శాతం సభ్యులు మహారాష్ట్ర నుంచి ఉన్నారు.

# ఫోన్‌పే ఐపీవో సన్నాహాలు షురూ




మర్చంట్ బ్యాంకర్ల నియామకం

గ్లోబల్ రిటైల్ దిగ్గజం వాల్‌మార్ట్ గ్రూప్ ఫిన్‌టెక్ కంపెనీ ఫోన్‌పే పబ్లిక్ ఇష్యూ సన్నాహాలు ప్రారంభించినట్లు తెలుస్తోంది. ఇందుకు అనుగుణంగా మర్చంట్ బ్యాంకర్లను ఎంపిక చేసుకున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఐపీవో నిర్వహణకు కొటక్ మహీంద్రా క్యాపిటల్, జేపీ మోర్గాన్ చేజ్, సిటీగ్రూప్, మోర్గాన్ స్టాన్లీలను నియమించుకున్నట్లు పేర్కొన్నాయి. కాగా.. 2022%-%23 ఆర్థిక సంవత్సరంలో ఇన్వెస్ట్‌మెంట్ దిగ్గజాలు జనరల్ అట్లాంటిక్, వాల్‌మార్ట్, రిబ్బిట్ క్యాపిటల్, టీవీఎస్ క్యాపిటల్ ఫండ్స్, టైగర్ గ్లోబల్ నుంచి ఫోన్‌పే 85 కోట్ల డాలర్లు(రూ. 7,021 కోట్లు) సమీకరించింది. 12 బిలియన్ డాలర్ల (సుమారు రూ. లక్ష కోట్లు) విలువలో ఈ పెట్టుబడులు సమకూర్చుకోవడం గమనార్హం! అంతక్రితం 2022లో సింగపూర్ నుంచి భారత్‌కు బదిలీకావడానికి వీలుగా దేశీ ప్రభుత్వానికి పన్నుల రూపేణా ఫోన్‌పే బిలియన్ డాలర్లు(రూ. 8,000 కోట్లు) చెల్లించిన సంగతి తెలిసిందే. 2016లో ఏర్పాటైన కంపెనీ ఇప్పటివరకూ రూ. 18,000 కోట్ల పెట్టుబడులు సమకూర్చుకుంది. 2023%-%24లో ఆదా యం 74 శాతం జంప్‌చేసి రూ. 5,064 కోట్లను తాకింది. ఇసాప్ వ్యయాలను మినహాయిస్తే రూ. 197 కోట్ల కన్సాలిడేటెడ్ నికర లాభం ఆర్జించింది. అంతక్రితం ఏడాది(2022%-%23) రూ. 738 కోట్ల నష్టం ప్రకటించింది.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
శుక్రవారం 11 - 07 - 2025




# ప్రభాస్ సినిమాలో చేసి తప్పు చేశా.. సెకండ్ హీరో అని చెప్పి మోసం చేశారన్న నటుడు

రెబల్ స్టార్ ప్రభాస్ నటిస్తున్న లేటెస్ట్ మూవీ రాజా సాబ్. ఈ సినిమాకు మారుతి దర్శకత్వం వహిస్తున్నారు. హారర్ కామెడీ నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతుంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన పోస్టర్స్, టీజర్, సాంగ్స్ సినిమా పై అంచనాలను భారీగా పెంచేశాయి. ముఖ్యంగా ప్రభాస్ లుక్స్ ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఇక ఈ సినిమాతో పాటు సలార్ 2, కల్కి 2, హనూ రాఘవపూడి దర్శకత్వంలో ఓ సినిమా, సందీప్ రెడ్డి వంగ దర్శకత్వంలో స్పిరిట్ సినిమాలో నటిస్తున్నాడు. ఈ సినిమాల షూటింగ్స్ జెట్ స్పీడ్ తో జరుగుతున్నాయి. ప్రభాస్ సినిమాలన్నీ ఇప్పుడు పాన్ ఇండియా రేంజ్ లో విడుదలకు రెడీ అవుతున్నాయి. దాంతో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న డార్లింగ్ అభిమానులు ఆయన సినిమా కోసం ఈగర్ గ ఎదురుచూస్తున్నారు. ఇదిలా ఉంటే ప్రభాస్ నటించిన సినిమాల్లో వన్ ఆఫ్ ది బ్లాక్ బస్టర్ మూవీ మిస్టర్ పర్ఫెక్ట్.. దశరద్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఈ మూవీలో ప్రభాస్ స్టైలిష్ లుక్ లో కనిపించి ఆకట్టుకున్నాడు. కాజల్ అగర్వాల్, తాప్సి హీరోయిన్స్ గా నటించారు. ఇదిలా ఉంటే ప్రభాస్ సినిమాలో నటించి తప్పు చేశా అని ఓ నటుడు అన్నారు. ఇంతకూ అతను ఎవరో తెలుసా.? బుల్లి తెర నటుడిగా మంచి పేరు తెచ్చుకున్న నటుల్లో సాగర్ ఒకడు. మొగలిరేకులు' సీరియల్ తో విపరీతమైన క్రేజ్ తెచ్చుకున్నాడు సాగర్. ఇప్పుడు ఆయన హీరోగా మారి సినిమాలు చేస్తున్నాడు. సాగర్ నటిస్తున్న ది 100 సినిమా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమా ప్రమోషన్స్ లో భాగంగా ఓ ఇంటర్వ్యూలో సాగర్ మాట్లాడుతూ.. షాకింగ్ విషయం తెలిపాడు. మిస్టర్ పర్ఫెక్ట్ సినిమాలో ప్రభాస్ స్నేహితుడిగా కనిపించాడు సాగర్. అయితే ఆ సినిమాలో తనకు సెకండ్ హీరో పాత్ర అని చెప్పారని.. తీరా సినిమా తీరా సెట్‌కి వెళ్లాక చాలా సీన్లు కట్ చేసేసి చిన్న పాత్ర చేశారని సాగర్ అన్నారు. నేను మిస్టర్ పర్ఫెక్ట్ సినిమాకు 15 రోజులు డేట్స్ ఇచ్చా.. కానీ రెండు మూడు రోజులు నాపైన సీన్స్ తీయలేదు.. అప్పుడు నేను వెళ్లి అడిగా రేపటి నుంచి ఉంటాయి అని చెప్పారు. తీరా సీన్స్ చేసే టైంలో నేను డైరెక్టర్ ను అడిగా .. కొన్నిసార్లు క్యారెక్టర్స్ మారుతుంటాయి అర్థం చేసుకోండి అని చెప్పారు. దాంతో నేను చేయను అని వచ్చేశా..



# కొత్త సినిమా అనౌన్స్ చేసిన స్టార్ బాయ్ సిద్దు.. టైటిల్ అదిరిపోయిందిగా..

'కృష్ణ అండ్ హిజ్ లీల' చిత్రంతో ఆకట్టుకున్న స్టార్‌బాయ్ సిద్ధు జొన్నలగడ్డ, దర్శకుడు రవికాంత్ పేరెపు కలయికలో మరో సినిమా రాబోతుంది. ఈసారి వారు 'బ్యాడాస్' అనే విభిన్న చిత్రం కోసం చేతులు కలిపారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో ప్రముఖ నిర్మాణ సంస్థలు సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. ఈ చిత్రం సిద్ధును మనం ఇంతకు ముందు ఎన్నడూ చూడని కొత్త ప్రపంచంలోకి తీసుకెళ్తుంది. సిద్ధు జొన్నలగడ్డ మంచి నటుడే కాకుండా, ప్రతిభగల రచయిత కూడా అనే విషయం తెలిసిందే. 'బ్యాడాస్' సినిమాకి రవికాంత్ పేరేపుతో పాటు సిద్ధు జొన్నలగడ్డ రచయితగా వ్యవహరిస్తున్నారు. రవికాంత్ దర్శకత్వం వహిస్తున్నారు. టిల్లు పాత్రతో వినోదాన్ని పంచి, ప్రేక్షకుల హృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న సిద్ధు జొన్నలగడ్డ.. ఇప్పుడు 'బ్యాడాస్'లో కొత్తగా కనిపించబోతున్నారు. మునుపెన్నడూ చూడని సరికొత్త అవతారంలో కనిపించడమే కాకుండా.. లోతైన మరియు పరిణతి చెందిన నటనతో మెప్పించబోతున్నారు.



# టాలీవుడ్‌లో నెపోటిజం.. ఇక్కడ పనిచేయవు.. మంచు మనోజ్ కామెంట్స్!

సినిమా ఇండస్ట్రీలో ఎక్కువగా వినిపించే పదం నెపోటిజం. ఈ పదం ఇటీవల సినీ పరిశ్రమలో ఎక్కువగా వినిపిస్తోంది. ఈ పదానిరి అర్థం మరి సింపుల్‌గా చెప్పాలంటే.. తన కుటుంబం బ్యాక్‌గ్రౌండ్ అండతో స్టార్‌గా ఎదగడమే. ఒక రకంగా బంధుప్రీతి అన్నమాట. అయితే టాలీవుడ్ ఇండస్ట్రీలో కొందరు అలానే వచ్చినప్పటికీ.. ఎలాంటి బ్యాక్ గ్రౌండ్ లేకుండా వచ్చిన ఎదిగిన వాళ్లు కూడా ఉన్నారు. అలా ఎదిగిన వారిలో మాస్ మహారాజా రవితేజ ఒకరు. అయితే తాజాగా నెపోటిజంపై హీరో మంచు మనోజ్ చేసిన కామెంట్స్ వైరలవుతున్నాయి. సుహాస్ హీరోగా వస్తోన్న ఓ భామ అయ్యో రామా మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు మంచు మనోజ్ మాట్లాడారు. యూట్యూబ్‌తో కెరీర్ మొదలుపెట్టి హీరో స్థాయికి చేరుకోవడం అంటే మామూలు విషయం కాదని సుహాస్‌పై ప్రశంసలు కురిపించారు. తాను కూడా నెపో కిడ్‌నే అని.. కానీ టీమ్ అంతా కష్టపడితేనే మూవీ సక్సెస్ అవుతుందని తెలిపారు. అయితే టాలీవుడ్ హీరో విజయ్ దేవరకొండ ఇటీవల ఇంటర్వ్యూలో నెపోటిజం గురించి మాట్లాడారు. దీనికి కౌంటర్‌గానే మంచు మనోజ్ మాట్లాడి ఉంటారని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. మంచు మనోజ్ మాట్లాడుతూ..'నేను కూడా నెప్టో కిడ్‌నే. అయితే ఇక్కడ ఆ పప్పులేం ఉడకవు. బ్యాక్ గ్రౌండ్ ఉంటేనే సినిమాల్లో వస్తారంటే అది ఒక రకంగా హెల్ప్ అవుతుంది. నేను కూడా అలానే వచ్చా. నెప్టో కిడ్‌గా చెబుతున్నా.. ఇక్కడ అలాంటివి పనిచేయవు. ఎవరైనా దేకాల్సిందే. ఒక సినిమా సక్సెస్ అనేది.. పెద్ద స్టార్ చేశారా? ఎంత డబ్బు అనేది ముఖ్యం కాదు.. సినిమా ఎప్పటికీ సినిమానే. మనస్ఫూర్తిగా మనం కష్టపడి పనిచేస్తే సినిమా సక్సెస్ అవుతుంది.' అని అన్నారు. కాగా.. మాళవికా మనోజ్ హీరోయిన్‌గా నటించిన ఈ సినిమాను రామ్ గోదాల డైరెక్షన్‌లో తెరకెక్కించారు. ఈ చిత్రం ఈ నెల 11న థియేటర్లలో విడుదల కానుంది.

# '666 ఆపరేషన్ డ్రీమ్ థియేటర్' నుంచి శివన్న ఫస్ట్ లుక్ రిలీజ్



సప్త సాగరాలు దాటి సినిమా దర్శకుడు హేమంత్ రావు కొత్త సినిమాను ప్రారంభించాడు. కన్నడ చక్రవర్తి శివరాజ్‌కుమార్‌తో ఒక సినిమాను తెరకెక్కిస్తున్నాడు. 666 ఆపరేషన్ డ్రీమ్ థియేటర్ అనే టైటిల్‌తో రాబోతున్న ఈ చిత్రంలో పుష్ప చిత్రంలో అలరించిన నటుడు డాలీ ధనుంజయ కీలక పాత్రల్లో నటిస్తుండగా.. జె.ఫిల్మ్స్ పతాకంపై వైశాక్ గౌడ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఇటీవలే పూజ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ ప్రాజెక్ట్ ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. ఇదిలావుంటే తాజాగా ఈ మూవీ నుంచి శివరాజ్ కుమార్ ఫస్ట్‌లుక్‌ను విడుదల చేసింది చిత్రబృందం. ఈ లుక్‌లో శివన్న గన్ పట్టుకుని గుఢచారి లుక్‌లో కనిపిస్తున్నాడు. సప్త సాగరాలు దాటి లాంటి డిఫరెంట్ జానర్‌లు తర్వాత హేమంత్ రావు యాక్షన్ సినిమా చేయనుండడంతో ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad "office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332